విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
శుక్రవారం 04 ఏప్రిల్ 2025 8 పేజీలు

రుణాలు ఇవ్వాలి

బ్యాంకర్లకు కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా సూచన

విశాలాంధ్ర -ఒంగోలు : బ్యాంకులకు కేటాయించిన లక్ష్యాల మేరకు బీసీ, ఈబీసీ, కాపు వర్గాలకు రుణాలను అందించాలని వారికి ఆర్థిక తోడ్పాటు అందించాలని ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా బ్యాంకర్లను కోరారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గురువారం ఉదయం బీసీ కార్పొరేషన్, వివిధ బ్యాంకుల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బిసి కార్పొరేషన్ ద్వారా బిసి, రెడ్డి, క్షత్రియ, కమ్మ, ఈబిసి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ, కాపు వర్గాలకు స్వయం ఉపాధి పథకాల కింద మంజూరు చేసిన వివిధ యూనిట్స్ గ్రౌండింగ్ పురోగతిపై సమీక్షించి పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి పథకాల కింద 1,864 యూనిట్స్ మంజూరుకు సంబంధించిన దరఖాస్తులను జిల్లాలోని వివిధ బ్యాంకులకు పంపడం జరిగిందన్నారు. నిర్దేశించిన లక్ష్యం మేరకు ఈ నెల 9వ తేదీలోపు సుమారు వెయ్యి యూనిట్స్ గ్రౌండింగ్ చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, బ్యాంకర్లను ఆదేశించారు. ఈ నెల 11న మహాత్మా జ్యోతి రావు పూలే జయంతి రోజున సంబంధిత లబ్ధిదారులకు యూనిట్స్ మంజూరు ఉత్తర్వులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, బీసీ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. బ్యాంకర్లు తమకు కేటాయించిన లక్ష్యాల మేరకు రుణాలు మంజూరు చేసిన ఆయా పేద వర్గాల ప్రజల అభ్యున్నతికి తమ వంతు సహకారం అందించాలన్నారు. ప్రతిబ్యాంకుకు ఇచ్చిన లక్ష్యాల మేరకు పథకాలు మంజూరు చేసి, గ్రౌండింగ్ అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ సమావేశంలో బిసి కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వర రావు, ఎల్.డి.ఎం రమేష్, బ్యాంకర్లు పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

ఆర్కే నగర్ జంక్షన్ వద్ద అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని గురువారం మార్కాపురం సబ్ కలెక్టర్ వెంకట్ త్రివినాగ్ పట్టుకున్నారు. బియ్యాన్ని శుద్ధి చేసి వేరే ప్రాంతానికి తరలిస్తున్నట్లు గుర్తించి, లారీని సీజ్ చేయడంతో పాటు లారీలో ఉన్న 600 బస్తాల రేషన్ బియ్యాన్ని కంభంలోని ప్రభుత్వ గోదాములకు తరలించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో తహశీల్దార్ జితేంద్ర, ఎన్ఫోర్స్మెంట్ డీటీ రామనారాయణ రెడ్డి, ఎఫ్ఐ సల్మాన్, ఆర్ఐ కాశయ్య పాల్గొన్నారు.

-విశాలాంధ్ర, బేస్తవారిపేట :

విశ్రాంత ఉద్యోగులపై పక్షపాత ధోరణి వద్దు

3లో

పెన్షనర్స్‌కు నష్టం కలిగించే పే కమిషన్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ అఖిలభారత బీఎస్ఎన్ఎల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక మార్కాపురంలోని బీఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తోన్న విశ్రాంత ఉద్యోగులు, మద్దతు తెలుపుతున్న ఏఐటీయూసీ నాయకులు అందె నాసరయ్య.

5న కామ్రేడ్ జేబీ శ్రీధర్ సంస్మరణ సభ

సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పిలుపు

జేబీ శ్రీధర్ (ఫైల్)

విశాలాంధ్ర - బాపట్ల : ఉమ్మడి గుంటూరు, ఉమ్మడి ప్రకాశం జిల్లాలో భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం అభివృద్ధికి పేద ప్రజల అభ్యున్నతికి అహోరాత్రులు పనిచేసిన నూతనంగా ఏర్పడిన బాపట్ల జిల్లాలో ప్రజా ఉద్యమకారుడిగా పేరు తెచ్చుకున్న అమరజీవి, కామ్రేడ్ సీపీఐ జేబీ శ్రీధర్ సంస్మరణ సభ శనివారం బాపట్లలో జరుగుతుందని సీపీఐ నాయకులు ప్రజాసంఘాలు పాల్గొని విజయవంతం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ కోరారు. బాపట్లలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో సింగరకొండ మీడియాతో మాట్లాడుతూ బాపట్ల ప్రాంతంలో సీపీఐ పార్టీ పు:న నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ప్రజా ఉద్యమాల నేతగా ఎదిగిన కమ్యూనిస్టు జేబీ శ్రీధర్ గత నెల 23వ తేదీన ఆనారోగ్యంతో మృతి చెందారు. ఈ నేపథ్యంలో మిగతా 2 లో ...

వేసవిలో దొంగలతో జాగ్రత్త 2 లో..

పెండింగ్ కేసుల విచారణ వేగవంతం చేయాలి

ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

విశాలాంధ్ర-పొన్నలూరు : పెండింగ్ కేసులలో విచారణ వేగవంతం చేయాలని ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీస్ సిబ్బందికి సూచించారు. స్థానిక పొన్నలూరు పోలీస్‌స్టేషన్‌ను ఆయన గురువారం పరిశీలించారు. స్టేషన్ పరిసరాలు, వివిధ గదులు, విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, డ్యూటీల కేటాయింపు, మహిళా సహాయక కేంద్రం, పలు రికార్డ్స్ పరిశీలించారు. పోలీస్ స్టేషన్ చుట్టూ ఆవరణ పరిశుభ్రంగా, పచ్చదనం ఆహ్లాదకరంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌ల పరిధిలో లా అండ్ ఆర్డర్, నేర నివారణ వ్యూహాలపై తీసుకుంటున్న చర్యలపై అధికారులను ఆరా తీసి పలు సూచనలు చేసారు. పెండింగ్ కేసులలో విచారణ త్వరగతిన పూర్తి చేయాలని, కేసుల విచారణకు చేపట్టవలసిన విధానం గురించి దిశానిర్దేశం చేశారు. ఈ పోలీస్ స్టేషన్‌ల పరిధిలో తరుచూ నమోదవుతున్న నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలి. ప్రధానంగా శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీపడకూడదని, చెడునడత గలిగిన వారిపై ప్రత్యేక నిఘా కొనసాగించాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో అత్యధికంగా నేరాలు నమోదవుతున్న ప్రాంతాలలో అధికంగా గస్తీ నిర్వహిస్తూ నేరాల నియంత్రణకు కృషి చేయాలని సూచించారు. దొంగతనాల నివారణకు రాత్రి సమయాల్లో బీట్లు ఏర్పాటు చేసి నియంత్రించాలని సూచించారు. మహిళా పోలీసులతో మాట్లాడుతూ శక్తి యాప్, మహిళలపై జరిగే నేరాలు, గుడ్ టచ్ బ్యాడ్ టచ్, రోడ్డు భద్రతా నియమాలు, ఓటిపి ఫ్రాడ్స్, బహుమతుల పేరున జరిగే ఆన్లైన్ మోసాల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని మరియు క్రికెట్ బెట్టింగులపై ప్రత్యేక దృష్టి సారించాలి. పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అందరితో మాట్లాడుతూ అందరి యొక్క ఆరోగ్య పరిస్థితులను గూర్చి ఆరా తీశారు. జిల్లా ఎస్పీ వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, కొండేపి సీఐ సోమశేఖర్, పొన్నలూరు ఎస్సై అనుక్ , కొండేపి ఎస్సై ప్రేమ్ కుమార్ ఉన్నారు.

కలెక్టర్‌ను అభినందించిన ప్రభుత్వ ఉద్యోగుల సంఘం నేతలు

విశాలాంధ్ర-ఒంగోలు : బంగారు బాల్యం కార్యక్రమం నిర్వహణకు గాను ప్రకాశం జిల్లా కలెక్టర్ శ్రీమతి తమీం అన్సరియాకి స్కోచ్ నిర్వాహకుల చేతుల మీదుగా ఢిల్లీలో అవార్డు ప్రధాన ఉత్సవం జరిగినది. ప్రకాశం జిల్లా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపరెడ్డి కిరణ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘ సభ్యులు కలెక్టర్ ని కలిసి అభినందనలు తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వరకుమార్ జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, భూపాల్ రెడ్డి, రజిత మానస పట్టణ అధ్యక్షులు మోటా శ్రీనివాసరావు, శ్రీకాంత్ రెడ్డి, గౌరీ, బాబురావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్పీ దామోదరకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక పోలీస్ స్టేషన్‌కు గురువారం ఎస్పీ ఏఆర్ దామోదర్ సందర్శించగా విషయం తెలుసుకున్న మండలంలోని టిడిపి నాయకులు స్వాగతం పలికి పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఎస్పీ దామోదర్ ప్రజా ప్రతినిధులతో మాట్లాడుతూ భద్రత దృష్టిఏమైనా సమస్యలు ఉంటే మా పోలీస్ సిబ్బందికి తెలియపరిస్తే వెంటనే వాటిని పరిష్కరిస్తారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు,మాజీ టిడిపి అధ్యక్షుడు మండవ ప్రసాద్, కర్ణ కోటిరెడ్డి, మండవ మురళీమోహన్,అనుమోలు సుధాకర్, నేలపాటి బ్రహ్మయ్య చౌదరి, కే.అగ్రహారం సర్పంచ్ చిన్న మస్తాన్, ఎంపీటీసీ రామాంజ నేయులు, దాసరి కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్‌పురం మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎంపీపీ మూడమంచు వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీఓ ఎల్ బ్రహ్మయ్య తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి హాజరవుతారని, అదే విధంగా సమావేశం అనంతరం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ప్రజా సమస్యలపై ప్రజాదర్బార్ నిర్వహిస్తారని కావున మండలంలోని అధికారులు తప్పనిసరిగా సమావేశానికి హాజరు కావాలని ఎంపీడీఓ ఎల్ బ్రహ్మయ్య ఓ ప్రకటనలో కోరారు.

అకికా వేడుకల్లో యారవ

విశాలాంధ్ర-పామూరు రూరల్ : పట్టణానికి చెందిన గోల్డెన్ బేకరీ ముస్తఫా కుమారులకు అకికా వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో టీడీపీ మండల నాయకులు యారవ శ్రీనివాసులు చిన్నారులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రసూల్ కావేరి, అబ్బూరి శేషయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు.

సాయినాధుని సన్నిధిలో 'దారపనేని'

విశాలాంధ్ర-పామూరు : కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ శ్రీ సాయిబాబా దేవస్థానంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ విశ్వా వసు నామ సంవత్సరం చైత్రమాసం షష్టి గురువారం సందర్భాన్ని పురస్కరించుకొని సాయిబాబా ను దారపనేని దర్శించుకున్నారు. గురువారం బాబా దర్శనంతో ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని భక్తులకు అపారమైన నమ్మకం అన్నారు. దేవస్థానం ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వచనాలు అందజేసి, బాబా తీర్థ ప్రసాదాలు దారపనేనికి అందజేశారు.

శాంతి భద్రతల పర్యవేక్షణలో పోలీసులు అప్రమత్తం

జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

విశాలాంధ్ర-వెలిగండ్ల : శాంతి భద్రతల విషయంలో పోలీసులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ప్రకాశం జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ అన్నారు. గురువారం వెలిగండ్ల పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి అనంతరం స్టేషన్లోని రికార్డ్స్‌ను పరిశీలించి కేసుల నమోదు వాటి యొక్క స్థితి గతులను తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలు, పోలీసుల మధ్య స్నేహ బంధం పెంపొందించుకోవాలని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ పోలీస్ శాఖపై మరింత నమ్మకం పెంపొందించాలా ఉత్తమ సేవలు అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అంతేకాకుండా చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలా పాలపై ప్రత్యేకమైన నిఘా పెట్టి వాటిని చాకచక్యంగా నివారించాలని అన్నారు. ముఖ్యంగా యువత ఎక్కువగా బెట్టింగ్‌కు అలవాటు పడే వారి జీవితాలు నాశనం చేసుకుంటున్నారని అలాంటివి జరగకుండా వారిపై నిఘా పెట్టడమే కాకుండా వారికి తగిన సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. స్టేషన్ పరిధిలో ఏలాంటి నేరాలు జరుగుతాయి, ఎంత మంది చెడు నడతగలిగిన వారు వున్నారు, స్టేషన్ సిబ్బంది మొదలైన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై వేగంగా స్పందించాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా వుండాలని సూచించారు.

భవిష్యత్తులో ఎన్నో విజయాలు సాధిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలి

అనంతరం కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలోని విద్యార్థినిలతో ఎస్పీ దామోదర్ సమావేశమై వారితో మాట్లాడుతూ ఇళ్ళల్లో, పాఠశాలల్లో, వీధుల్లో, పొరుగువారితో ఎదురయ్యే వేధింపులు అసభ్య ప్రవర్తన గురించి నిర్భయంగా తల్లిదండ్రులకు తెలియచెప్పి వారి నుండి మొదట రక్షణ పొందాలని తెలిపారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల తీసుకోవలసి జాగ్రత్తలను సూచించారు. ఈయన వెంట కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, ఎస్ బి ఇన్స్పెక్టర్ రాఘవేంద్ర, పామూరు సీఐ భీమా నాయక్, సియస్ పురం పురం ఎస్సై సుమన్, వెలిగండ్ల ఏఎస్ఐ షేక్ జిలాని భాష,కస్తూర్బా గాంధీ బాలికల ప్రిన్సిపాల్ సుశీల,ఉపాధ్యాయులు మరియు సిబ్బంది ఉన్నారు.

వేసవిలో దొంగలతో జాగ్రత్త

- తాళం వేసిన ఇళ్లే టార్గెట్
- విహారయాత్రలకు వెళ్లేవారు పోలీసులకు సమాచారం ఇవ్వండి
- సీసీ కెమెరాలు అమర్చుకుని ఫోనుకు అనుసంధానం చేసుకోవాలి
- బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి

విశాలాంధ్ర - బాపట్ల : వేసవిలో దొంగతనాలు ఎక్కువగా జరిగే అవకాశం ఉందని తాళం వేసిన ఇళ్లనే దొంగలు టార్గెట్ చేసుకుంటారని తాత్కాలికంగా ఇంటికి తాళాలు వేసి విహార యాత్రలు,తీర్థయాత్రలకు ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో సమాచారం ఇచ్చి వెళ్లాలని ఎస్పీ తుషార్ డూడి జిల్లా ప్రజలకు తెలిపారు.వేసవి సెలవులను ఆసరాగా చేసుకొని తాళం వేసిన ఇళ్లలో జరిగే దొంగతనాలను అరికట్టేందుకు ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని గురువారం ఎస్పీ సూచించారు.వేసవి సెలవుల్లో ఇంటికి తాళాలు వేసి విహార యాత్రలు,తీర్థయాత్రలకు వెళ్లేవారు స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసులకు సమాచారం ఇవ్వడం వల్ల మీ ఇంటిపై నిరంతర పోలీస్ నిఘాను ఉంచడానికి అవకాశం ఉంటుందన్నారు.ఆ ప్రాంతాల్లో పెట్రోలింగ్‌ను సమర్ధవంతంగా నిర్వహిస్తూ నిఘాను పటిష్టం చేస్తామన్నారు.విహారయాత్రలకు వెళ్లేవారు ఇంటికి తాళం వేసి వెళ్ళేటప్పుడు ఇంటిలో ఉన్న విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో (లేదా) ఇతర సురక్షితమైన ప్రదేశంలో భద్రపరుచుకోవాలని సూచించారు. ఇంటిని గమనిస్తూ ఉండాలని పొరుగువారికి తెలపాలన్నారు.ఎప్పటికప్పుడు వారికి ఫోన్ చేసి వివరాలు తెలుసుకుంటూ ఉండాలన్నారు.వీలైనంత వరకు ఇంటి చుట్టూ సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.సీసీ కెమెరాల ఫుటేజ్‌ను సెల్ ఫోన్‌లలో చూసుకునే విధంగా అనుసంధానం చేసుకోవాలన్నారు.ఎవరైనా అనుమానాస్పదంగా ఇంటి పరిసరాలలో సంచరిస్తుంటే స్థానిక పోలీసులకు సమాచారం అందిస్తే వారిని అదుపులోకి తీసుకొని విచారించే అవకాశం ఉంటుందన్నారు.ఇంటి లోపల,బయట లైట్లు వేసి ఉంచాలన్నారు.దాని ద్వారా దొంగలు ఇంటిలో వారు ఉన్నారు అనే భావనతో దొంగతనాలకు పాల్పడకపోవచ్చునని తెలిపారు.వేసవి కారణంగా రాత్రి సమయాలలో వేడిని తట్టుకోలేక చాలామంది ప్రజలు ఆరుబయట నిద్రించడం,ఇంటి తలుపులు తెరచి ఆదమరచి నిద్రించడం జరుగుతోందన్నారు.ఇదే అవకాశంగా తీసుకొని నేరస్తులు ఇండ్లలోకి చొరబడి చోరీలకు పాల్పడే అవకాశం ఉందన్నారు.ఈ విషయాన్ని ప్రజలు గమనించి రాత్రి సమయాలలో ఇంటి తలుపులు తెరచి నిద్రించరాదని హెచ్చరించారు.ఆరుబయట నిద్రించే వారి ఇంటికి తాళం వేసుకొని దానిని భద్రపరుచుకోవాలన్నారు. ముఖ్యంగా ఇండ్లలోని విలువైన వస్తువులు,నగదును బీరువాల్లోనే దాచుకునే అవకాశం ఉన్న కారణంగా బీరువా తాళాలు వేసుకోవాలని సూచించారు. మొబైల్ సెక్యూరిటీ చెక్ డివైస్ ద్వారా వారి వేలిముద్రలు స్కాన్ చేయాలన్నారు. అనుమానితులు ఎక్కడైనా నేరం చేసినట్లు దానిలో వస్తే వారిని అదుపులోకి తీసుకొని విచారించాలన్నారు. తద్వారా నేరస్తులను సులువుగా గుర్తించవచ్చునని, అప్పుడే దొంగతనాలను నివారించగలుగుతామని ఎస్పీ పోలీస్ అధికారులకు తెలిపారు.

5న కామ్రేడ్ జేబీ శ్రీధర్ సంస్మరణ సభ

(మొదటిపేజీ తరువాయి)

ఈ నెల 5వ తేదీన శనివారం బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ భవన్‌లో ఉదయం 10 గంటలకు కామ్రేడ్ సీపీఐ శ్రీధర్ సంస్మరణ సభను ఏర్పాటు చేశామన్నారు.

ఈ కార్యక్రమానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ కె.రామకృష్ణ, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి, మాజీ ఎమ్మెల్సీ అన్నం సతీష్‌ప్రభాకర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్, బాపూడా చైర్మన్ సలగల రాజశేఖర్‌బాబు, సీపీఐ రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యులు కామ్రేడ్ జంగాల అజయ్‌కుమార్, సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి కామ్రేడ్ సీహెచ్ గంగయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు గంటా అంజిబాబు, ఏ.పి. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ సిహెచ్. కోటేశ్వరరావు, ఏ.పి. వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆవుల శేఖర్, ఏ.పి. వ్యవసాయ కార్మిక సంఘం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ ఆర్.వెంకట్రావు, బి.ఎస్.పి. నియోజకవర్గ కన్వీనర్ గుడె రాజారావు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త నామన శివన్నారాయణ, సి.పి.ఐ. ప్రకాశం జిల్లా కార్యదర్శి కామ్రేడ్ ఎం.ఎల్. నారాయణ, సి.పి.ఐ. పల్నాడు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ మారుతీ వరప్రసాద్, ఏ.ఐ.కె.ఎం.ఎస్. రాష్ట్ర సహాయ కార్యదర్శి కామ్రేడ్ మేకల ప్రసాద్, సమాజ్వాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు తదితర రాష్ట్ర జిల్లా ప్రముఖులు హాజరుకానున్నట్లు సింగరకొండ తెలిపారు. కామ్రేడ్ జేబీ శ్రీధర్ సంస్మరణ సభకు పార్టీ నాయకులు,ప్రజా సంఘాలు, శ్రేయోభిలాషులు హాజరుకావాలని సింగరకొండ కోరారు.

విశ్రాంత ఉద్యోగులపై పక్షపాత ధోరణి వద్దు

పెన్షనర్స్ ఉద్యోగుల సంఘం ధర్నా

విశాలాంధ్ర-మార్కాపురం : పెన్షనర్స్‌కు తీవ్ర నష్టం కలిగించే విధంగా ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పే కమిషన్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ అఖిలభారత బిఎస్ఎన్ఎల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం స్థానిక బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటియుసి నాయకులు అందె నాసరయ్య మాట్లాడుతూ పదవి విరమణ పొందిన ఉద్యోగుల పట్ల కేంద్ర ప్రభుత్వం పక్షపాత ధోరణితో వ్యవహరిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఎన్నడు లేని విధంగా నూతన కమిషన్ బిల్లులో విశ్రాంత ఉద్యోగులకు వేతనాలకు సంబంధించి సవరణ లేకుండా చేయడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. బిఎస్ఎన్ఎల్ అభివృద్ధి కోసం నాలుగు దశాబ్దాల పాటు నిస్వార్థంతో సేవలు అందించి పదవి విరమణ చేసిన ఉద్యోగులను కేంద్ర ప్రభుత్వం గౌరవించాల్సింది పోయి మరోవైపు పెన్షనర్స్ హక్కులను కాల రాసే విధంగా చట్టాలను తీసుకొని రావడం ఆందోళనను గురి చేసే విషయమని అన్నారు. వన్ ర్యాంకు వన్ పెన్షన్ అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని ఆయన డిమాండ్ చేశారు. 8వ పే కమిషన్‌లో బిఎస్ఎన్ఎల్ ఉద్యోగులకు పెన్షన్ రివిజన్ చేర్చాలని అఖిలభారత బిఎస్ఎన్ఎల్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కే.శ్రీనివాస్ రెడ్డి కేంద్ర ప్రభుత్వం డిమాండ్ చేశారు. యూనియన్ నాయకులు ఎం కృష్ణారావు మాట్లాడుతూ అనేక సంవత్సరాలు పాటు కష్టపడి బిఎస్ఎన్ఎల్ అభివృద్ధి కోసం పాటుపడ్డ తమకు ఎవరి దయాదాక్షిణాలు అవసరం లేదని, మాకు హక్కులు ఉన్నాయని, అందుకు అనుగుణంగా పోరాటం చేస్తామని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించు కోవడంతో పాటు తమకు రాజ్యాంగ బద్ధంగా రావాల్సిన వేతనాలు మంజూరు చేయాలని యూనియన్ నాయకులు ఎం.కృష్ణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐ బిడిపి ఏఎస్, ఎన్ఎఫ్‌డబ్ల్యు ఏ, ఏఐబిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ సంఘాలకు చెందిన ప్రతినిధులు కె.శ్రీనివాస రెడ్డి,ఎస్.కె ఇమామ్, ఎం. ఉస్మాన్ భేగ్, ఎస్ ఏ.సలీం, పి.శంకర్రావు, ఏఐటియుసి జిల్లా కార్యదర్శి ఎస్ కె కాసిం, సిఐటియు జిల్లా కార్యదర్శి డి కె యం రఫీ పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్‌రామ్ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయండి

జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి లక్ష్మా నాయక్

విశాలాంధ్ర - ఒంగోలు టౌన్: డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాలు సాంఘిక సంక్షేమశాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా ఆదేశాల మేరకు ఈనెల 5న శనివారం నిర్వహిస్తున్నట్లు జిల్లా సాంఘిక సంక్షేమశాఖాధికారి ఎన్.లక్ష్మా నాయక్ తెలిపారు. ఉదయం పది గంటలకు నెల్లూరు బస్టాండ్ సెంటర్‌లో, అంబేద్కర్ భవన్ దారికి పోవు వద్ద ఉన్న డాక్టర్ జగ్జీవన్ రామ్ విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పిస్తారని చెప్పారు. అనంతరం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ భవనంలో జ్యోతి ప్రజ్వలన చేసి, జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళు లు అర్పిస్తారని తర్వాత ముఖ్య అతిథులు ప్రసంగాలు ఉంటాయని చెప్పారు.

ఉచిత ఎంసెట్ కోచింగ్ సెంటర్

విశాలాంధ్ర -యర్రగొండపాలెం : స్వచ్ఛంద సంస్థ అందిస్తున్న ప్రోత్సాహాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని ఉత్తమ ర్యాంకులు సాధించాలని యర్రగొండపాలెం ఎంపీడీఓ బి.శ్రీనివాసులు సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విజయ్ సోషల్ సర్వీస్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత ఎంసెట్ కోచింగ్ సెంటర్‌ని ఎంఇఓ పి.ఆంజనేయులు, డిప్యూటీ తహశీల్దార్ ఎన్.మల్లికార్జున నాయుడు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఈ ఉచిత కోచింగ్‌ని అందిపుచుకొని విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవాలని ఆకాంక్షిస్తూ విద్యార్థులు ఉపయోగించుకోవాలని, స్వచ్ఛంద సంస్థలు నూతన సమాజానికి వారధులనీ ఆయన తెలియచేసారు. ఈ కార్యక్రమం లో పభుత్వ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్, సోషల్ వర్కర్ పూర్ణకంటి తిరుమలయ్య, వికలాంగులహక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు గుమ్మా రాజయ్య, ట్రస్ట్ చైర్మన్ సంద్రపాటి విజయ్ కుమార్, ట్రస్ట్ మెంబెర్ సంద్రపాటి నిరీక్షణ, టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర -వెలిగండ్ల: ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ వెలిగండ్ల పోలీస్ స్టేషన్‌ని గురువారం తనిఖీ చేశారు. ఈ క్రమంలో వెలిగండ్ల టిడిపి నాయకులు టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి నియోజకవర్గ టిడిపి నాయకులు శ్యామల కాశిరెడ్డి, మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, కొండు విజయ భాస్కర్ రెడ్డి, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినీగా కాశయ్య, బొబ్బ తిరుపతిరెడ్డి (పైలెట్) నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు కసునూరి మౌలాలి, మాజీ సర్పంచ్ సానా జైపాల్ రెడ్డి, యేరువ చెంచి రెడ్డి, బొబ్బ రమణారెడ్డి, వెన్నారమరెడ్డి, గంజి రాజశేఖర్ రెడ్డి, ముక్కు వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ సోము చౌడారెడ్డి పాల్గొన్నారు.

వైసీపీ నాయకులకు సత్కారం

విశాలాంధ్ర-దాచేపల్లి : వైసీపీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జంగాల సింగరయ్య, మైనార్టీ విభాగం గురజాల నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ మహబూబ్ సుభానీ (టమాటా) ని గురువారం పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. వారిలో షేక్ ఘన్ను బుడే, షేక్ హుస్సేన్ (పాప), మున్నా, లాలు, పెద బోడా ఉన్నారు.

చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-మాచర్ల : వేసవి దృష్ట్యా ప్రజ ల దాహార్తిని తీర్చేం దుకు చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అఫీషియల్ చైర్ పర్సన్ సిహెచ్ స్వరూప అన్నారు. పట్టణంలోని సాగర్ రోడ్డులో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ బ్యాంక్ చీఫ్ మేనేజర్ కరుణాకర్ బాబు, మేనేజర్ బలరాంరెడ్డి, సూపర్వైజర్ టిసిహెచ్ అంజిరెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ టి నరసింహారావు, సీఈవో ఇనకంటి కోటయ్య, సూపరిం టెండెంట్ రహంతుల్లా, సోమరౌతు బ్రహ్మేశ్వరరావు, రాజసాగర్ రెడ్డి, కోటిరెడ్డి, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బంగారు గొలుసు చోరీ

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని బాలిరెడ్డి పల్లె గ్రామంలో నిద్రిస్తున్న ఓ మహిళ మెడలో నుండి బంగారు గొలుసును గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఉలిక్కిపడిన మహిళ లేచి కేకలు వేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది. స్థానికులు డయల్ 100కు కాల్ చేసి చోరీ జరిగిన విషయాన్ని తెలియపరిచారు. ఆరు బయట నిద్రించే సమయంలో ఎవరూ బంగారు ఆభరణాలు వేసుకొని పడుకోవద్దని ఇప్పటికే పలుమార్లు పోలీస్ అధికారులు హెచ్చరించారు

పేదలకు గూడు కల్పించటమే లక్ష్యంగా పనిచేయాలి

ఎంపీపీ తాటికొండ

విశాలాంధ్ర - తాళ్లూరు: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దర్శి ఇన్చార్జి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, లలిత్ సాగర్‌లు పేద ప్రజలకు గూడు ఇవ్వటమే లక్ష్యంగా పనిచేస్తున్నారని తాళ్లూరు ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు పేర్కొన్నారు. తాళ్లూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం సమావేశపు మందిరంలో గురువారం గృహనిర్మాణ శాఖ అధికారులు తాళ్లూరు, ముండ్లమూరు మండలాల పరిధిలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ హౌసింగ్ సిబ్బందికి అవగాహన కల్పించారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, జిల్లా హౌసింగ్ ప్రాజెక్టు డైరెక్టర్ పి.శ్రీనివాస ప్రసాద్‌లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ స్థానిక నాయకులకు నివాసాల మంజూరు, పెండింగ్ వివరాలు తెలిపి వారి సహకారంతో ముందుకు తీసుకువెళ్లాలని చెప్పారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్స్ బాధ్యతగా పనిచేసి పురోగతి తీసుకురావాలని కోరారు. జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి మాట్లాడుతూ.... స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం లేక పోతే పురోగతి సాధ్యం కాదని అన్నారు. జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ పి శ్రీనివాస ప్రసాద్ మాట్లాడుతూ ఆగిన గృహ నిర్మాణాల పురోగతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ఇప్పటికే రాష్ట్రంలో రూ.300 కోట్లు అందులో జిల్లాకు 5 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని చెప్పారు. పీడీ శ్రీనివాస ప్రసాద్‌ను ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, జెడ్పీటీసీ మారం వెంకట రెడ్డి, సర్పంచి వలి, కార్యాలయ పర్యవేక్షకులు సానికొమ్ము సత్యంలు సన్మానించారు.

సర్వేలు పరిపూర్ణంగా నిర్వహించాలి

ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య

విశాలాంధ్ర-పామూరు : సర్వేలు పరిపూర్ణంగా నిర్ణయించిన సమయానికి పూర్తి చేయాలని ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య అన్నారు. గురువారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో సర్వేలపై సమావేశం జరిగింది. కార్యక్రమంలో ఏపీవో బి.మాల్యాద్రి, జూనియర్ సహాయకులు స్రవంతి, పంచాయతీ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

స్టేట్ ర్యాంకులు సాధించిన సెయింట్ ఫిలోమినాస్ విద్యార్థులు

విశాలాంధ్ర- రొంపిచర్ల: స్థానిక బీసీ కాలనీలో గల సెయింట్ ఫిలోమినాస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు స్టేట్ లెవెల్ ఇంగ్లీష్ ఎండేవర్ అవార్డుకు ఎంపికయ్యారని స్కూల్ సెక్రటరీఅండ్ కరస్పాండెంట్ కె.పి.జైయన్, డైరెక్టర్ కె.పి.లిస్సిజోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల ఆ అవార్డుకు సంబంధించి నిర్వ హించిన పరీక్షల్లో తమ స్కూల్‌కు చెందిన విద్యార్థులు పలు ర్యాంకులు సాధించారని అన్నారు. ఈ సంద ర్భంగా మండల విద్యా వనరుల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో స్టేట్ ర్యాంకులు సాధించిన విద్యార్థులను ఎంఇఓ-2 డి.బ్రహ్మేశ్వ రరావు, సిబ్బంది అభినందించారు.

ముస్లింలను మోసం చేయడంలో టీడీపీ, వైసీపీ దొందూ దొందే : సయ్యద్ జావీద్ అన్వర్

విశాలాంధ్ర-మార్కాపురం : ముస్లిం మైనార్టీలను మోసం చేయడంలో వైసీపీ తెలుగుదేశం పార్టీలు దొందు దొందేనని కాంగ్రెస్ పార్టీ మార్కాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి సయ్యద్ జావిద్ అన్వర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేత సయ్యద్ జావీద్ అన్వర్ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వం బిజెపి పార్టీ తో జతకట్టి సిఏఏ, ట్రిపుల్ తలాక్ చట్టానికి మద్దతు ప్రకటించిందని గుర్తుచేశారు. ప్రస్తుత తెలుగుదేశం, జనసేన పార్టీలు అదే బీజేపీతో మైత్రి చేసి ముస్లింల యొక్క ఆస్తులను కాలరాయడానికి ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డ్ సవరణ చట్టానికి తెలుగుదేశం,జనసేన పార్టీల ఎంపీలు మద్దతు తెలపాలని విప్ లు జారీ చేశాయని తెలిపారు. ముస్లిం మైనారిటీలను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాల కోసం వాడుకుంటున్నారే! తప్ప వారి అభివృద్ధికి తెలుగుదేశం, వైసీపీ, జనసేన పార్టీలు పాల్పడడం లేదని ఎద్దేవా చేశారు.

KANIGIRI MUNICIPALITY

E-Procurement Tender Notice

Roc.No. 275/2023-24/DMF/E1 Dt. 29-03-2025

(1) NIT No. 35/2024-25 (DMFT)-1 Work
(2) NIT No.01/2025-26 to 05/2025-26 (15th FC)- 5 Works
:: Total :: 6 Works

(1) District Mineral Foundation Trust (DMFT) Grant Rs. 100.00 Lakhs
(2) 15th Finance Commission Grant Rs. 72.59 Lakhs
Total : Rs. 172.59 Lakhs

Further details can be seen at 'e' procurement Market place in www.apeprocurment.gov.in officer inviting bids Commissioner, Kanigiri Municipality Kanigiri, Andhra Pradesh. Ph: 9440418982

Commissioner
Kanigiri Municipality

పెన్షన్ చట్టానికి సవరణలు విరమించుకోవాలి

విశాలాంధ్ర-గుంటూరు సిటీ : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన కేంద్ర పెన్షన్ రోల్స్‌కి చేయదలచిన సవరణలు విరమించుకోవాలని ఏఐఎస్‌పీఎఫ్ వ్యవస్థాపక సెక్రటరీ జనరల్ జి.పూర్ణ చంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏఐఎస్‌పీఎఫ్ ఆధ్వర్యంలో కేంద్ర సవరణలపై జరిగిన అవగాహన సదస్సు గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పెన్షన్ హాలు ఆవరణలో జరిగింది. ఈ సందర్భంగా పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ కేంద్ర సవరణలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు గుదిబండగా మారుతుందన్నారు. పెన్షనర్లకు తీవ్ర విఘాతం కలిగిస్తుందని, గతంలో సుప్రీంకోర్టు డీఎస్ నకారా కేసులో ఇచ్చిన తీర్పుకు వ్యతిరేకంగా ఈ సవరణ ఉందని, ఇలాంటి చట్టం తేవటం కేంద్రానికి తగదని ఆయన హెచ్చరించారు. తొలుత జిల్లా కలెక్టర్ నాగలక్ష్మిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్‌పీఎఫ్ కార్యదర్శి పి.నాగరాజు, జిల్లా రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ఉద్యోగ సంఘ నాయకులు ఎంఎన్ మూర్తి, జిల్లా పెన్షనర్స్ నాయకులు సాయిబాబు, సుబ్బారావు, నాగేశ్వరరావు, వీబీ ప్రసాదలింగం, టి.శ్రీనివాసరావు, జె.పార్థసారథి, రామకృష్ణ, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి లూర్దురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంట కాలువ పూడిక పనులు పరిశీలన

విశాలాంధ్ర-తెనాలి : 21,26,27,28 వార్డులలో గల పిన పాడు పంటకాలువ పూడికలు తీయించు పనులను గురువారం మున్సిపల్ ఛైర్‌పర్సన్ తాడిబోయిన రాధిక పరిశీలించారు. పూడికలు తీయు కార్మికులకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఆఫీసర్ హెలెన్ నిర్మల, టౌన్‌ప్లానింగ్ ఆఫీసర్ కె.సాంబశివరావు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి దుర్మరణం

విశాలాంధ్ర-పొన్నూరు : పట్టణంలోని నిడుబ్రోలు రైల్వేస్టేషన్ సమీపాన బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తిని రైలు ఢీ కొనగా వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహం చిందరవందరగా పడి ఉండటం గమనించిన స్థానికులు గురువారం బాపట్ల రైల్వే పోలీసులకు సమాచారం అందించారు. రైల్వే హెడ్ కానిస్టేబుల్ దేవమ్మ ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని నిడుబ్రోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేశారు.

తిరునాళ్ల ఏర్పాట్లపై సమీక్ష

విశాలాంధ్ర-కాకుమాను : మండల పరిధిలోని కొండపాటూరు గ్రామంలో వేంచేసిఉన్న శ్రీ పోలేరమ్మ అమ్మవారి వార్షిక తిరునాళ్ల ఈ నెల 22, 23వ తేదీలలో నిర్వహిస్తున్న మీదట ఏర్పాట్లపై స్థానిక తహశీల్దార్ బి.వెంకటస్వామి అధ్యక్షతన గురువారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. విద్యుత్, త్రాగునీరు, రోడ్ల నిర్వహణ, రవాణా సౌకర్యం, పారిశుద్ధ్య నిర్వహణ తదితర ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. డీఎల్‌పీఓ స్వరూపరాణి, ఉత్సవ కమిటీ ఛైర్మన్ అనిల్, ఈఓ సురేష్ బాబు, సి.ఐగన్న వరపు శ్రీనివాసరావు, ఎస్సై పృథ్వీఏకనాథ్, సర్పంచ్ ఎర్రాకుల సుజాత, అధికారులు పాల్గొన్నారు.

పల్లాలమ్మ చెరువు నీటి తరలింపుపై అధికారులకు ఫిర్యాదు

విశాలాంధ్ర-పెదకాకాని : పల్లాలమ్మ చెరువులో నీటిని అక్రమంగా బయటకు తరలించడాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేస్తూ సీపీఐ ఆధ్వర్యంలో మండల తహశీల్దార్‌ను, మండల ప్రజాపరిషత్ డెవలప్‌మెంట్ కార్యాలయంలో, పెదకాకాని పంచాయతీ కార్యదర్శికి నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. గ్రామ కార్యదర్శికి ఈ విషయం గురించి తెలియపరచగా, పంచాయితీ నుంచి నీటిని తరలించడానికి ఎటువంటి అనుమతి లేదని, దానిపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఐ పొన్నూరు నియోజకవర్గ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ మాట్లాడుతూ పెదకాకాని పల్లాలమ్మ చెరువులోని నీళ్లను పెద్ద పెద్ద మోటార్ల ద్వారా బయటకు పంపటను నిలుపుదల చేయుట గురించి అధికారులను వివరణ కోరగా, మా కార్యాలయాల నుంచి చెరువులోని నీరు బయటకు పంపడానికి అనుమతి ఎవరికి ఇవ్వలేదని, ఈ సమస్యపై పై అధికారులతో చర్చించి చెరువులోని నీళ్లను బయటకు పంపకుండా నిలువరిస్తామని హామీ ఇచ్చారన్నారు. పల్లాలమ్మ చెరువులోని నీళ్లను చేపల పాటదారుని వివరణ కోరగా, మేము అధికారులు వద్ద అనుమతి తీసుకుని నీటిని బయటకి పంపించడంతోపాటు, చెరువును శుభ్రం చేస్తున్నామని బుకాయిస్తున్నారని తెలియజేశారు. వేసవిలో చెరువులో నీరు లేకపోతే గ్రామంలోని భూగర్భ జలాలు ఇంకిపోవుట వలన బావులు, బోరులలో గ్రామ అవసరాలకు నీరు చాలక, గ్రామ ప్రజలు నానా ఇబ్బం దులు ఎదుర్కొనవలసి రావడంతో పాటు, పశువులకు, పక్షులకు దాహార్తి తీర్చుకునే అవకాశం ఉండదన్నారు. గతంలో ఒక సారి చెరువులో నీళ్లు లేకపోవుట వలన ప్రజలందరూ అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించుకోగా, వారు సంబంధిత అధికారులతో మాట్లాడి గుంటూరు ఛానల్ కాలువ నుంచి కొన్ని లక్షల రూపాయలు వెచ్చించి చెరువులో నీరు నింపారన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకొని, చెరువులోని నీటిని వృధాగా బయటకు పంపించకుండా అడ్డుకొని, నీటి ఎద్దడి నివారణ చేయాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి గుంటూరు జిల్లా అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యదర్శి కేతినేని అగస్టీన్, రామిశెట్టి శ్రీనివాసరావు, బొట్టు శ్రీనివాసరావు, రెంటాల మోజేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆటిజం బాధితులకు శిక్షణా తరగతులు: డాక్టర్ రఘునందన్

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక చంద్రమౌళి నగర్ మూడవ లైను, రెండవ అడ్డరోడ్డులో ఉన్న త్రైవింగ్ మైండ్స్ బ్లూమింగ్ ఒకేషనల్ సెంటర్ నందు అతి త్వరలో ఆటిజంతో బాధపడుతున్న పిల్లలకు తమ స్వతంత్ర జీవనాన్ని మెరుగు పరుచుకునే విధంగా శిక్షణా తరగతులకు రూపకల్పన చేస్తున్నట్లు పాజిటివ్ రీహేబిలిటేషన్ సెంటర్స్ ఛైర్మన్ డాక్టర్ సాలగ్రామ రఘు నందన్ తెలిపారు. ప్రపంచ ఆటిజం దినోత్సవాన్ని పురస్కరించుకుని త్రైవింగ్ మైండ్స్ బ్లూమింగ్ ఒకేషనల్ సెంటర్ నందు ఆటిజం స్పెక్ట్రమ్ డిజార్డర్ (ఏఎస్‌డీ)పై అవగాహన పెంపొందించటానికి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘునందన్ మాట్లాడుతూ ఆటిజం ఉన్న పిల్లలకు..ఇతర ప్రత్యేక అవసరాలు ఉన్న వ్యక్తులకు వృత్తిపరమైన శిక్షణ..అలాగే కంప్యూటర్స్ కోర్సులు, చేతివృత్తులు, కమ్యూనికేషన్ స్కిల్స్ అభివృద్ధి.. ఉద్యోగ అవకాశాలను పెంపొందించే కార్పొరేట్ సంస్థలతో భాగస్వామ్యం.. ఆటిజం ఉన్న పిల్లలకు ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించడానికి ప్రత్యేక వృత్తిపరమైన శిక్షణా తరగతులు ఇవ్వనున్నట్లు డాక్టర్ రఘునందన్ తెలిపారు. ఆటిజంతో బాధపడుతున్న పిల్లలకు సముచితమైన శిక్షణ ఇవ్వటం వలన తిరిగి వారు సమాజంలో గౌరవ ప్రధమైన స్థానం పొందగలరన్నారు. ఆటిజంకు గురైన వ్యక్తులు నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ద్వారా వారు ఉద్యోగ అవకాశాలు పొందగలరని, వారికి తగిన అవగాహన, శిక్షణ అందించడమే మనందరి సామాజిక బాధ్యత అని వెల్లడించారు.

వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : ఏఐ, నెట్‌వర్క్ బయోలజీ ప్రెసిషన్ థెరపీలు వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తాయని ఎన్ఐటీ వరంగల్‌లోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ బయోటెక్నాలజీ అసోసియేట్ ప్రొఫెసర్ ఆసిం బికాస్ దాస్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ బయోటెక్నాలజీ అండ్ ఫార్మాస్యూటికల్ సైన్సెస్ విభాగంలోని బయోటెక్నాలజీ అండ్ బయోఇన్ఫర్మేటిక్స్, స్కూల్ ఆఫ్ కంప్యూటింగ్ అండ్ ఇన్ఫర్మేటిక్స్ విభాగంలోని సీఎస్ఈ, ఏసీఎస్ఈల సంయుక్త ఆధ్వర్యంలో 'రీసెంట్ కంప్యూటింగ్ ట్రెండ్స్ ఫర్ బయోఇన్ఫర్మేటిక్స్ అండ్ బయోటెక్నాలజీ' అనే అంశంపై మూడు రోజుల పాటు నిర్వహించనున్న నేషనల్ కాన్ఫరెన్స్ కమ్ వర్క్‌షాప్‌ను గురువారం ఘనంగా ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కాన్ఫరెన్స్‌కు సంబంధించిన సావనీర్‌ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ ఆసిం బికాస్ దాస్ మాట్లాడుతూ క్యాన్సర్ అనేది ప్రపంచవ్యాప్తంగా పెద్ద సవాలుగా మిగిలిపోయిన ఒక ముఖ్యమైన ఆరోగ్య సమస్య అని, ఈ రోజుల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ), నెట్‌వర్క్ బయోలజీ వంటి ఆధునిక సాంకేతికతలు క్యాన్సర్ చికిత్సలో విప్లవాత్మక మార్పులను తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. పుదుచ్చేరిలోని ఐసీఎంఆర్ వెక్టర్ కంట్రోల్ రీసెర్చ్ సెంటర్ సైంటిస్ట్ డాక్టర్ నంద కుమార్ యెల్లపు మాట్లాడుతూ కంప్యుటేషనల్ వైద్య విజ్ఞానం సమ్మిళితంగా, వ్యక్తిగత వైద్య శాస్త్రాన్ని మరింత అభివృద్ధి చేస్తూ, ప్రతి రోగికి అనుకూలమైన చికిత్సను అందించే దిశగా నడుస్తోందన్నారు. విజ్ఞాన్స్ వర్సిటీ వైస్ చాన్స్‌లర్, కల్నల్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూనికేతన్‌లో ఏఐ, రోబోటిక్ ఎక్స్‌పో

విశాలాంధ్ర-తెనాలి : స్థానిక బోస్ రోడ్డులోని నెహ్రూనికేతన్ హైస్కూల్‌లో రోబో వింగ్ టెక్నాలజీ సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ వి దాసరి పర్యవేక్షణలో గురువారం ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ అండ్ రోబోటిక్ ఎక్స్‌పో జరిగింది. ఈ కార్యక్రమంలో హ్యూమనైడ్ రోబోట్ గులాబీలు అందించి అతిథులకు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఇంకా ఎడ్జ్ డిటెక్టర్ రోబోట్, వయస్సును కనుగొనే ఏఐ ప్రోగ్రామింగ్, చాట్ జిపిటి ప్రోగ్రామింగ్, హోమ్ ఆటోమేషన్, డ్రోన్ పనిచేసే తీరు ఇత్యాది అనేక అంశాలను బాలబాలికలు ప్రదర్శించి అందరినీ ఆకట్టుకున్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న తెనాలి ఎంఈవో-2 వి.జయంత్‌బాబు మాట్లాడుతూ మూస విద్యావిధానానికి భిన్నంగా ఇటువంటి వినూత్న కార్యక్రమాలు చేపడుతూ అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్న నెహ్రూనికేతన్ కృషి అభినందనీయమన్నారు. మేనేజింగ్ డైరెక్టర్ మురళీకాంత్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగపడే విద్యను అందించడంలో నెహ్రూనికేతన్ ప్రథమ వరుసలో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో రోబోటిక్ టెక్నాలజీస్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్లు వి. నాగ వెంకట సాయిరాం, సాజిద్ షేక్, బాలబాలికలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న లోకేష్

విశాలాంధ్ర-తాడేపల్లి : ప్రభుత్వ భూముల్లో ఇళ్లు కట్టుకొని నివాసం ఉంటున్న వారికి ఎన్డీయే అధికారంలోకి వచ్చాక ఇళ్లపట్టాలు, నూతన వస్త్రాలు అందజేసి గౌరవిస్తానని ఎన్నికల ముందు హామీ ఇచ్చిన మంత్రి నారా లోకేశ్.. మాట నిలబెట్టుకున్నారని టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి దానబోయిన సుందరరావు యాదవ్ అన్నారు. గురువారం తాడేపల్లిలోని వారి కార్యాలయంలో మాట్లాడుతూ మంగళగిరి నియోజకవర్గంలో ఈ నెల 4 నుంచి 12వ తేదీ వరకు 'మన ఇల్లు.. మన లోకేశ్' పేరుతో పేదలకు పట్టాలు అందజేయనున్నారని తెలిపారు. దశాబ్దాలుగా ప్రభుత్వ భూముల్లో ఇళ్లు నిర్మించుకుని ఉంటున్న వారికి గతంలో ఎంతోమంది నాయకులు ఇళ్ల పట్టాలిప్పిస్తామని హామీ ఇచ్చారే, కానీ అమలు చేయలేదని దీన్ని ఎన్నికల ముందు ప్రధానాంశంగా ఎంచుకున్న లోకేశ్ అన్న మాట ప్రకారం మాట నిలబెట్టుకుంటున్నారని అన్నారు.

అక్షయ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-ప్రత్తిపాడు : గుంటూరు అమరావతి ఒలంపియడ్ ఎడ్యుహబ్ ఆధ్వర్యంలో జరిగిన ఎగ్జామ్స్‌లో స్థానిక అక్షయ విద్యాలయం విద్యార్థులు పాల్గొని ఘనవిజయం సాధించారు. పరీక్షల్లో ఐదుగురు ప్రథమ బహుమతులు సాధించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే గల్లా మాధవి, విద్యా సంస్థ స్థాపకులు లక్ష్మణరావు గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులను విద్యాలయం ఛైర్మన్ వెలగా రాఘవయ్య చౌదరి, కరస్పాండెంట్ వెలగా శ్రీవల్లి అభినందించారు.

నేడు శిల్పకళా ప్రదర్శన

విశాలాంధ్ర-తెనాలి : రాష్ట్ర సృజనాత్మకత, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి కృషితో రాజమహేంద్రవరంలో అమరావతి చిత్రకళా వీధి పేరులో ఏప్రిల్ 4న రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భారీ స్థాయిలో చిత్ర, శిల్పకళా ప్రదర్శన నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. ఈ ప్రదర్శనలో తెనాలి నుండి కాటూరి ఆర్ట్ గ్యాలరీ శిల్పకళా ప్రదర్శించ నున్నట్లు ప్రముఖ శిల్పకారులు కాటూరి వెంకటేశ్వర రావు తెలిపారు. ఈ ప్రదర్శనలో ప్రదర్శించనున్న విగ్రహాలను తెనాలి కాటూరి ఆర్ట్ గ్యాలరీలో ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కూమార్ పంప్స్ అధినేత కొత్త సుబ్రహ్మణ్యం, రిటైర్డ్ ఎస్పీ సత్యనారాయణమూర్తి పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ తెనాలి ప్రతిష్టను మరోసారి ప్రదర్శించానికి అవకాశం దక్కడం గర్వించదగిన విషయమని అభిప్రాయపడ్డారు. తెనాలి ఖ్యాతిని అంతర్జాతీయ స్థాయిలో తీసుకు వెళ్ళడంలో కాటూరి ఆర్ట్ గ్యాలరీ గొప్ప కృషి చేస్తుందని, తెనాలి ఖ్యాతిని మరింత పెంచాలని ఆకాంక్షించారు. అనంతరం కాటూరి వెంకటేశ్వరరావు, వారి కుమారులు రవిచంద్ర, శ్రీహర్షలు వారిని శాలువాలతో, బొకేలతో ఘనంగా సన్మానించారు.

నేడు లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన

విశాలాంధ్ర-గుంటూరు కలెక్టరేట్ : గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో 2024-25 ఏడాదికి సంబంధించి ఆన్‌లైన్ బెనిఫిషియరీ మేనేజ్‌మెంట్ అండ్ మోనిటరింగ్ సిస్టం(ఓబీఎంఎంఎస్)లో ప్రభుత్వ స్వయం ఉపాధి పథకాలకు దరఖాస్తు చేసుకున్న వారిలో గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో ఈ నెల 4వ తేదీ ఎన్టీఆర్ మున్సిపల్ స్టేడియంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు లబ్ధిదారుల దరఖాస్తుల పరిశీలన క్యాంప్ ఏర్పాటు చేయడం జరిగిందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు.

ముస్లింలపై కుట్రలో భాగమే వక్ఫ్ సవరణ బిల్లు

విశాలాంధ్ర - రేపల్లె : బీజేపీ అధికారం చేపట్టిన నాటి నుంచి నేటి వరకు ముస్లింలపై కక్షపూరితమైన నల్ల చట్టాలను ప్రవేశపెట్టి ముస్లింల మనోభావాలను దెబ్బతీస్తున్నదని, ఇప్పుడు అతి పెద్ద కుట్రకు తెర లేపిందని అందులో భాగమే వక్ఫ్ సవరణ చట్టం ఇది కేవలం సవరణ మాత్రమే కాదని యావత్ భారత దేశంలో ఉన్న వక్ఫ్ ఆస్తులను వారి సానుభూతిపరులకు దారదత్తం చేయడం కోసం ఒక కుట్ర అని వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షురాలు నసీరున్నీసా బేగ్ అన్నారు.రేపల్లె నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ ఈవూరి గణేష్ ఆధ్వర్యంలో పట్టణంలో జరిగిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నిన్నటి దినం భారతదేశానికి చీకటి రోజు అని బ్లాక్ డేగా అభివర్ణించారు.రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 ఆర్టికల్ 25,26ను అపహస్యం చేస్తూ మతపరమైనటువంటి బిల్లులను ప్రవేశపెట్టి ఇతర మతాచారాలలో వేరొకరి ప్రమేయాన్ని ప్రవేశపెట్టి మా ఆస్తులను దోచుకునే ప్రయత్నం ఈ సవరణ చట్టమన్నారు. భారతదేశం అన్ని మతాల సంస్కృతుల సమ్మేళనమని మరి అలాంటి సంస్కృతిని విచ్ఛిన్నం చేయడం కోసమే ఇలాంటి మత విద్వేషకరమైన చట్టాలను ప్రవేశపెట్టి అన్నదమ్ముల్లా కలిసి ఉండే వారి మధ్య శత్రుత్వం పెంచుతుందని ఇది మంచి పద్ధతి కాదని హెచ్చరించారు.ఈ వక్ఫ్ సవరణ చట్టం రాజ్యాంగంపై దాడిగా పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రజలు గ్రహించి ఈ ఎన్డిఏ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.లేకపోతే మిమ్మల్ని సమాజం క్షమించదన్నారు.ఈ వక్ఫ్ నల్ల చట్టాన్ని వెనక్కి తీసుకోకపోతే ప్రజా ఆగ్రహాన్ని రుచి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో లియాకత్ భాష,అబ్దుల్ కుద్దూస్,గౌస్,ఖాదర్ రఫీ, బాజీ, తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ: మూడు ఆటోలు సీజ్

విశాలాంధ్ర-పర్చూరు: ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను తరలించరాదని బాపట్ల మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అంకమ్మరావు అవగాహన కలిగించారు. పర్చూరు-కారంచేడు రోడ్డులో గురువారం వాహనాలను ఎంవీఐ తనిఖీ నిర్వహించారు. వాహనాలకు సక్రమంగా ధృవీకరణపత్రాలు లేని మూడు ఆటోలను సీజ్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారు. అధిక లోడుతో ప్రయాణం ప్రమాదాలకు దారితీస్తుందని ప్రయాణికులకు తెలిపారు. వాహనాలకు బీమా, ఫిట్‌నెస్ పత్రాలు ఉండాలని, డ్రైవర్‌కు లైసెన్సు,రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని ఎంవీఐ అంకమ్మరావు తెలిపారు.

పాలిసెట్ శిక్షణ తరగతులు ప్రారంభం

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 30వ తేదీన జరగనున్న పాలిసెట్ ఎంట్రన్స్ పరీక్షకు సంబంధించి గురువారం ఉచిత శిక్షణ తరగతులను ప్రిన్సిపాల్ లాజరస్ బాబు ప్రారంభించారు.శిక్షణ తరగతులు ప్రతిరోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతాయని,ఉచితంగా మెటీరియల్ అందించడం జరుగుతుందని ప్రిన్సిపాల్ తెలిపారు.పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

కెఆర్‌కే ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు ప్రారంభం



విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి కె ఆర్ కె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2025-26 సంవత్సరానికి సంబంధించి ప్రవేశాలకు అడ్మిషన్లు ప్రారంభించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.మోహన్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.కంప్యూటర్ సైన్స్ ,మ్యాథ్స్,బోటనీ , ఎకనామిక్స్, బీకాం కంప్యూటర్స్ కోర్సులకు 240 సీట్లకు అడ్మిషన్లు ప్రారంభించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు.ఈ సంవత్సరం కళాశాలలో ఎన్‌సీసీ యూనిట్ కూడా ఉందన్నారు.కళాశాలలో చేరేవారు ఆన్‌లైన్ గాని కళాశాలలో గాని దరఖాస్తులను అందజేయాలని విద్యార్థులకు సూచించారు.

రైతులకు సబ్సిడీపై విత్తనాలు పంపిణీ

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వేసవిలో అపరాల సాగుకు 50 శాతం రాయితీపై మినుము,పెసర విత్తనాలు పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి టి.బాలాజీ గంగాధర్ అన్నారు.గురువారం ఆయన మాట్లాడుతూ విత్తనాల కోసం రైతులు మీ గ్రామాల్లో ఉన్న రైతు సేవా కేంద్రాలకు వెళ్లి గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని తెలియజేశారు. ప్రతి విత్తనాలు నాలుగు కేజీల బ్యాగులలో లభ్యమవుతాయన్నారు.కావలసిన రైతులు వ్యవసాయ అధికారులు సంప్రదించాలన్నారు.

రీసర్వేపై రైతులు ఆందోళనవద్దు

విశాలాంధ్ర - అద్దంకి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మంగా చేపట్టిన భూముల రీసర్వేపై రైతులు ఆందోళన చెందవద్దని అద్దంకి తహసీల్దార్ జి.శ్రీచరణ్ అన్నారు.తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలో ఇప్పటివరకు మూడు గ్రామాలలో పూర్తి చేయడం జరిగిందన్నారు.మిగతా గ్రామాలలో కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.రైతులను ఇబ్బంది పెట్టే విధంగా ఈ ప్రక్రియ జరగదన్నారు.ర్యాలీలు,గ్రామసభల ద్వారా రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.

ఆంజనేయులు మృతి... నేత్రదానం



విశాలాంధ్ర - మార్టూరు : ప్రముఖ వ్యాపారవేత్త యక్కల ఆంజనేయులు (88) అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన మార్టూరు గ్రామస్తులకు సుపరిచితుడు, ఆయన గతంలో పోలిశెట్టి సోమ సుందరం పొగాకు కంపెనీలో 40 సంవత్సరాలు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించారు. అనంతరం తన కుమారునితో కలిసి వ్యాపారం ప్రారంభించారు.గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన గురువారం మృతి మృతి చెందారు. మృతుని కోరిక మేరకు కుటుంబ సభ్యులు ఆయన నేత్రాలను శంకర్ కంటి హాస్పటల్‌కు డొనేట్ చేశారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు ఒక కుమారుడు ఉన్నారు. గ్రామస్తులు ఆయన మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

రీసర్వే పకడ్బందీగా నిర్వహించాలి

విశాలాంధ్ర - యద్దనపూడి : అధికారులు రీసర్వేను పకడ్బందీగా నిర్వహించాలని ఆర్డీవో గ్లోరియా అన్నారు.మండలంలోని పోలూరు, యనమదల గ్రామాలలో రీ సర్వేపై అవగాహన ర్యాలీ,గ్రామసభ నిర్వహించారు.ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, కలెక్టర్ ఆదేశాల మేరకు గ్రామంలో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను క్షేత్రస్థాయిలో పకడ్బందీగా నిర్వహించాలని, వేగవంతంగా పూర్తి చేయాలని,రైతులతో సామరస్యంగా ఉండి,వారికి ఎలాంటి ఇబ్బందు లు లేకుండా వారి సమస్యలను పరిష్కరించాలని,తప్పులు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె. రవికుమార్,రీసర్వే డి.టి ఎస్.బి.కె విష్ణుప్రసాద్, నాయకులు రాయపాటి సీతయ్య, కర్లపూడి నారాయణస్వామి,సింగ్ చంద్రశేఖర్, దొడ్డ అప్పారావు, దొడ్డ మహి శ్రీనివాస్,మండల సర్వేయర్ ఏ. సాంబశివరావు,వీఆర్వో సత్యనారాయణ,గ్రామ రెవెన్యూ అధికారులు,గ్రామ సర్వేయర్లు గ్రామ రైతులు పాల్గొన్నారు.

కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ

విశాలాంధ్ర - రేపల్లె : పట్టణంలో పారిశుధ్య మెరుగుదలకు కార్మికులు పాటుపడాలని మునిసిపల్ చైర్ పర్సన్ కట్టా మంగ తెలియజేశారు. పురపాలక సంఘంలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ పారిశుధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ కె.సాంబశివరావు మాట్లాడుతూ అవుట్ సోర్సింగ్ పనివారలకు బట్టలు ఇవ్వటం అన్ని మున్సిపాలిటీలలో కన్నా రేపల్లె ముందు ఉన్నదని,అదే విధంగా పారిశుధ్య కార్మికులకు ఇవ్వవలసిన అన్ని రకాల పనిముట్లు సకాలంలో అందిస్తున్నందున,పారిశుధ్యం పట్ల శ్రద్ధ చూపాలన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్లు టి.కాశీ విశ్వనాథ గుప్త,జి.ప్రశాంత్ కుమార్,శానిటరీ ఇన్స్పెక్టర్ ఏ.రామచంద్రరావు,కె.సుబ్బారావు,సురేంద్ర,శానిటేషన్ సెక్రటరీలు పాల్గొన్నారు.

నిరుపేదలను ఆదుకోవడం అందరి బాధ్యత

తహసీల్దార్ జీవీ సుబ్బారెడ్డి

విశాలాంధ్ర - కొరిశపాడు : మన గృహాల్లో జరిగే శుభకార్యాలను విలాసవంతంగా ఘనంగా నిర్వహించుకుంటామని కానీ మన చుట్టుపక్కల ఉన్న నిరుపేదలు నిరాశ్రయులను గుర్తించి వారికి తమ వంతు సహాయ సహకారాలు అందించటం మనందరి బాధ్యతని అప్పుడే మానవ జీవితం సార్థకమవుతుందని కొరిశపాడు తహసీల్దార్ జీవి సుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం హెల్ప్ స్వచ్ఛంద సంస్థ టిఐ మేదరమెట్ల బాపట్ల జిల్లా హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ సమీకృత వ్యూహం(దిషా) మార్టూరు అవుట్ రిచ్ వర్కర్ కె.దుర్గా కుమార్తె కె.ఓ సుకన్య సతీష్ చౌదరి ప్రథమ సంవత్సర వివాహ వేడుకను పురస్కరించుకుని కొరిశపాడు నాగులుప్పలపాడు మండలాల్లోని హెచ్ఐవి ఎయిడ్స్ బాధిత నిరుపేద మహిళలకు నూతన వస్త్రాలు పండ్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కొరిశపాడు తహసీల్దార్ జీవి సుబ్బారెడ్డి పాల్గొని మహిళలకు నూతన వస్త్రాలు నిత్యవసరాలు పండ్లు పంపిణీ చేశారు.హెల్ప్ స్వచ్ఛంద సంస్థ మేదరమెట్ల టి ఐ ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి ఉండాలని మనకున్న దానిలోనే మన చుట్టూ నిరుపేదలు ఎవరైతే ఉన్నారో వారిని గుర్తించి మన వంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ టి ఐ మేదరమెట్ల ప్రోగ్రాం మేనేజర్ డి.సిహెచ్ కోటేశ్వరావు,ఎంఈ ఏటి అనిల్ అద్దంకి,మార్టూరు, కొరిశపాడు, నాగులుప్పలపాడు మండలాల హెల్ప్ ఔట్రిచ్ వర్కర్స్ కే.దుర్గా,ఎం.మల్లేశ్వరి,సామ్రాజ్యం,కృష్ణవేణి,టి.భవాని,ఏఎన్ఎంజె. రాధమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏజీపీగా 'గొట్టిపాటి'



విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లెలో గల సివిల్ కోర్టులందు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడరుగా నియమితులైన సీనియర్ న్యాయవాది గొట్టిపాటి వెంకటేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు.రేపల్లె మండలం కారుమూరు గ్రామానికి చెందిన వెంకటేశ్వరరావు 2006 నుంచి న్యాయవాదిగా రేపల్లె బార్ అసోసియేషన్‌లో ప్రాక్టీస్ చేస్తున్నారు.ఏజీపీగా నియమితులైన వెంకటేశ్వరరావును రేపల్లెబార్ అసోసియేషన్ న్యాయవాదులు, గుమస్తాలు అభినందించారు.

టిప్పర్ లారీ బోల్తా :డ్రైవర్‌కు గాయాలు

విశాలాంధ్ర - వేమూరు : టిప్పర్ లారీ బోల్తా పడి వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగిన సంఘటన గురువారం చంపాడు అడ్డ రోడ్ వద్ద చోటుచేసుకుంది.వివరాల ప్రకారం కొల్లూరు వైపు నుండి ఇసుకలోడుతో వస్తున్న టిప్పర్ లారీ చంపాడు కాలువ వద్ద పక్కనే ఆగి ఉన్న ట్రాక్టర్లును తెల్లవారుజామున మూడున్నర గంటల సమయంలో ఢీ కొట్టి వంతెనపై రోడ్డుకు అడ్డంగా పడిపోయింది.లారీ వంతెనపై రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో దాదాపు నాలుగు గంటల పాటు వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.అధిక లోడ్‌తో వస్తున్న టిప్పర్ లారీ ఆగి ఉన్న ట్రాక్టర్లును ఢీ కొట్టింది.ఈ ప్రమాదంలో లారీ డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి.విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు క్రేన్ల సహాయంతో రోడ్డుకు అడ్డంగా పడిన లారీని పక్కకు తొలగించి వాహనాలు రాకపోకలకు మార్గం కలిగించారు. దీనిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికృష్ణ తెలియజేశారు.

దళిత క్రైస్తవ స్మశానానికి దారి కల్పించండి

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : పట్టణంలోని ఆనంద నగర్ దళిత క్రైస్తవ స్మశానానికి దారి కల్పించాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళికి ఆనంద్‌నగర్ ప్రజలు దళిత సంఘాల నాయకులు జిల్లా కలెక్టర్ కార్యాలయం వినతిపత్రం అందజేశారు. పట్టణంలోని ఆనందనగర్ దళితులకు గత 50 సంవత్సరాల క్రితం సూర్యలంక బైపాస్ పక్కన 35 సెంటు స్థలం స్మశాన వాటికకు మంజూరు చేశారన్నారు.అప్పటి నుంచి ఆనందనగర్ దళితులు దళిత క్రైస్తవులు సంప్రదాయబద్ధంగా పార్థివదేహాలను పెట్టెల్లో పెట్టుకొని ప్రభుత్వం ఇచ్చిన భూమిలో ఖననం చేసుకునేవారు ఇప్పుడు ఆనంద నగర్‌లో జనాభా పెరుగుదల వలన 130 కుటుంబాలు ఏర్పడ్డాయని స్మశాన భూమి సరిపోవడం లేదన్నారు. ముఖ్యంగా బైపాస్ నుంచి స్మశానానికి వెళ్లేందుకు మార్గం లేదని స్మశాన భూమిని చుట్టుపక్కల ఉన్న వారు ఆక్రమించుకోగా మిగిలిన కొద్ది పాటి భూమిలో శవాలను ఖననం చేసుకుంటున్నామన్నారు. ఈ సమస్యలన్నింటిని అంటరానితనిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ చార్వాక జిల్లా కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా చార్వాక మాట్లాడుతూ ఆనందనగర్ ప్రజలకు స్మశానానికి వెళ్లేందుకు బాటలేక ఇబ్బంది పడుతున్నారని పంట పొలాల్లో నుంచి వెళ్ళవలసి వస్తుందని స్మశానానికి వెళ్ళడానికి బాట మంజూరు చేయాలని కలెక్టర్ వెంకట మురళికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. కలెక్టర్ స్పందిస్తూ బాట మంజూరు చేసే విధంగా రెవెన్యూ అధికారులతో మాట్లాడి త్వరలో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్‌బాబు,సీనియర్ దళిత నాయకులు కొరగంటి శ్యాము, ఆనంద నగరకు చెందిన కొప్పోలు, లక్ష్మీ,కంచర్ల మేరీ,చింతబత్తిన యేసు ప్రియ,వరదల అన్నమ్మ,కాండ్రు వాణి, చేగుడి పౌలు,పెరికల బాబు, మోదే నారాయణ,చింతా శాంత కుమార్,పాస్టర్ మోజెస్,పాస్టర్ ప్రసంగి తదితరులు పాల్గొన్నారు.

రామాలయ ప్రారంభోత్సవంలో పటిష్ట భద్రత

విశాలాంధ్ర - చెరుకుపల్లి : శ్రీరామనవమి వేడుకలకు మండలంలోని రామాలయాలు అన్ని రకాల హంగులతో క్రొత్త రూపును సంతరించుకుంటున్నాయి.దీనిలో భాగంగా మండల పరిధిలోని రాజోలు గ్రామంలో గ్రామస్థుల సహకారం నిర్మించిన రామాలయ ప్రతిష్ట కార్యక్రమం గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ వేడుకకు మండలంలోనే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి తండోపతండాలుగా భక్తులు హాజరయ్యా రు.ఈ రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎస్సై టి.అనిల్‌కుమార్ తన సిబ్బందితో కలిసి పటిష్ట భద్రతా వలయాన్ని ఏర్పాటు చేశారు.ఎక్కడ ఎలాంటి అసౌకర్యం కలగకుండా డ్రోన్ కెమెరాల సాయంతో కట్టుదిట్టమైన పహారాను నిర్వహించారు.గ్రామస్తులు వచ్చిన భక్తులకు వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని మంచినీరు,మజ్జిగ లాంటి శీతల పానీయాలను అందించారు.

గర్భిణీలు వైద్య పరీక్షలు చేయించుకోవాలి

వైద్యురాలు డాక్టర్ అనూష

విశాలాంధ్ర - నిజాంపట్నం : గర్భిణీలు క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని నిజాంపట్నం సామాజిక ఆరోగ్య కేంద్రం గైనకాలజిస్ట్ వైద్యురాలు డాక్టర్ అనూష సూచించారు.గురువారం నిజాం పట్నంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీలకు కాన్పులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీలు ఆరోగ్యంగా ఉండేందుకు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవా లని,క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు.తగినంత నీరు త్రాగాలని,వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పారు మహిళలలో సాధారణ కాన్పులను ప్రోత్సహించాలని దీంతో తల్లి త్వరగా కోలుకుంటారని చెప్పారు.ఆపరేషన్ తో కాన్పులు జరిగితే అంటూ వ్యాధులు, బ్లీడింగ్ సమస్యలు రావడానికి అవకాశం ఉందని ఆమె తెలిపారు.

సీసీ కెమెరాలు ఏర్పాటులో విద్యాసంస్థలు సహకారం

విశాలాంధ్ర-పామూరు రూరల్ : స్థానిక పోలీస్ స్టేషన్ లో బుధవారం రాత్రి జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ను పట్టణంలోని విద్యాసంస్థల యజమానులు మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు తమ వంతు సహకారం అందిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీకి విద్యా సంస్థల యజమానులు తెలిపారు. అక్షరా జూనియర్ కాలేజ్ అధినేత కదిరి రంగారావు, విద్యాసంస్థల అధినేతలు ఎస్పీ ఏ ఆర్ దామోదర్ ను శాలువా కప్పి పూలమాలవేసి మేమెంటో అందజేసి ఘనంగా సత్కరించారు. అనంతరం పలు విద్యాసంస్థల అధినేతలు సహాయ సహకారంతోటి పట్టణంలో పలుచోట్ల సీసీ కెమెరా ఏర్పాటుకు 3,00,000 చెక్‌ను ఎస్పీ ఏఆర్ దామోదర్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫా జయరామిరెడ్డి, జాజం శ్రీనివాసులు, ఎల్‌వి నారాయణ, రత్నం, రామ బ్రహ్మాచారి పాల్గొన్నారు.

ట్రాక్టరును ఢీకొట్టిన లారీ- ఇరువురికి గాయాలు

విశాలాంధ్ర నాగులుప్పలపాడు : ట్రాక్టరును లారీ ఢీ కొట్టిన సంఘటన లో ఇరువురికి గాయాలైనా సంఘటన గురువారం నాగులుప్పలపాడు మండలంలోని మద్దిరాలపాడు లోని 216 జాతీయ రహదారిపై జరిగింది వివరాల ప్రకారం మద్దిరాలపాడు సమీపంలోని ఇనమనమెళ్ళురు రోడ్డువద్ద ఒంగోలు వస్తున్న లారీ వెనక నుండి ట్రాక్టరును ఢీ కొట్టడంతో ట్రక్కులో ధాన్యంపై బస్తాలపై కూర్చున్న తిమ్మసముద్రం గ్రామానికి చెందిన ఐ అంకమ్మరావు, వంశీలు ఎగిరి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 వాహనంలో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు.

వ్యవసాయ వ్యర్థాల నిర్వహణపై అవగాహన సందర్శన

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : వ్యవసాయ వ్యర్థాల నిర్వహణపై అవగాహన సందర్శన కార్యక్రమం నేల సజీవంగా ఉంటేనే మొక్కలు ఫలవంతమైన ప్రయోజనాన్ని రైతులకు చేకూర్చాయని,నేలను సజీవంగా ఉంచుకోవాలంటే పర్యావరణ సమతుల్యతను కాపాడుకుంటూ వ్యవసాయ వ్యర్థాలను పునర్వినియోగించాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పి.ప్రసూన రాణి అన్నారు. ఐసిఏఆర్ ఎస్సీ సబ్ ప్లాన్‌లో భాగంగా వ్యవసాయ వ్యర్థాల నిర్వహణపై వ్యవసాయ కళాశాల సేద్య శాస్త్ర విభాగంలో ఏర్పాటుచేసిన రైతుల అవగాహన,సందర్శన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ వ్యవసాయ వ్యర్థాల ద్వారా భూసారాన్ని పరిరక్షించుకోవచ్చని,సూక్ష్మ జీవులు,వానపాములను కాపాడుకోవడం ద్వారా మట్టి జీవన ప్రమాణాన్ని పెంపొందింపజేసుకోవచ్చని రైతులకు వివరించారు. వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులను చేపట్టేందుకు ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నిర్వహించే ఇటువంటి ఎక్స్‌పోజర్ విజిట్లలో రైతులు విస్తృతంగా పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకోవడం ద్వారా సాంకేతికపరమైన అభివృద్ధిని సాధించవచ్చున్నారు. కళాశాలలోని వర్మీకంపోస్టు,అజోల్లా,పుట్టగొడుగుల పెంపకం యూనిట్లను సందర్శింపజేసి ఆయా అంశాలపట్ల వారికి అవగాహన కల్పించారు. సేద్య విభాగాధిపతి డాక్టర్ కె.చంద్రశేఖర్ నిర్వహించిన కొండుభొట్లవారిపాలెం గ్రామానికి చెందిన 25 మంది రైతులు,మృత్తికా శాస్త్ర విభాగ అసోసియేట్ ప్రొఫెసర్,ఎస్సీ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ కె.సుశీల,డాక్టర్ బి.సురేష్ కుమార్,డాక్టర్ డి.వి.యస్.అక్షయ్, డాక్టర్ వై.ఎర్రు నాయుడు, డాక్టర్ బి.మౌనిక,డాక్టర్ బి.రాజ్యలక్ష్మి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అందుబాటులో విజయ హాస్పిటల్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపట్ల విజయ హాస్పిటల్ యాజమాన్యం నూతన ఓపిడి సేవలను ప్రముఖ క్రైస్తవ దైవజనులు డాక్టర్ రెవ.డివి కృపాకరరావు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.బాపట్ల పరిసర ప్రాంత ప్రజలకు నూతన వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చామని విజయ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ మీనా తెలిపారు.గత మూడు సంవత్సరాలుగా బాపట్ల లక్ష్మీకాంతమ్మ హాస్పిటల్ ప్రాంగణంలో వైద్య సేవలను విజయ హాస్పిటల్ పేరుతో విశేషమైన వైద్య సేవలను అంతే అంకితభావంతో పాత తరం విలువలు స్ఫూర్తితో తక్కువ ఖర్చుతో బాపట్ల ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. ఓపి సేవలు చిన్నపిల్లల విభాగంలో డాక్టర్ పాలపర్తి వినోద్ కుమార్ ఎంబిబిఎస్,డిసిహెచ్ ఎండి పీడియాట్రిక్స్ సిఎంసి వెల్లూరు వైద్య కళాశాలలో గోల్డ్ మెడల్ సాధించిన వైద్యుడు బాపట్ల ప్రజలకు 24 గంటలు అందుబాటులో ఉంటారని తెలిపారు.బాపట్ల ప్రజలు వైద్య సిబ్బంది వ్యాధి నిర్ధారణ కోసం గుంటూరు విజయవాడ నగరాలకు పరీక్షలను పంపించడం అవసరం లేకుండా డాక్టర్ యాని మేరీ ప్రశాంతి చూసే విధంగా అధునాతనమైన డయాగ్నస్టిక్స్ సెంటర్‌ను కూడా ప్రారంభించారని తెలిపారు.పాలిమెటివ్ కేర్,వ్యాధి నిర్ధారణ విభాగంలో డాక్టర్ యానిమేరి ప్రశాంతి తానికొండ ఎంబిబిఎస్ ఎండి పాథాలజీ స్పెషలిస్ట్ ఇన్ పాలియేటివ్ కేర్ మెడిసిన్ సిఎంసి వెల్లూరులో చదివి పుట్టి పెరిగిన బాపట్ల ప్రజలకు సేవ చేయాలనే అంకితభావంతో అందుబాటులో ఉంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ అజ్మతుల్లా,డాక్టర్ జ్యోతి,డాక్టర్ మునిరాజ్,ఐయమ్ఐ బాపట్ల సెక్రటరీ డాక్టర్ మధు సాల్మన్,మానవతా సంస్థ బాపట్ల సభ్యులు పాల్గొన్నారు.

ముసాయిదా నివేదిక ఆమోదం

విశాలాంధ్ర-ఒంగోలు: ఢిల్లీలోని పార్లమెంట్ భవనంలో కమిటీ హాల్ లో గృహ మరియు పట్టణ వ్యవహారాల కమిటీ సమావేశం కమిటీ ఛైర్మన్,ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసుల రెడ్డి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. సమావేశంలో భాగంగా ప్రాంతీయ రాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ మరియు నేషనల్ కాపిటల్ రీజన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ యొక్క పాత్ర' అనే అంశంపై గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల స్టాండింగ్ కమిటీ ముసాయిదా నివేదిక పరిశీలించి ఆమోదించారు.'అటల్ మిషన్ ఫర్ రిజువినేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్‌ఫర్మేషన్ పై గృహనిర్మాణం మరియు పట్టణ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రతినిధుల వివరణ తీసుకున్నారు. ఈసందర్భంగా పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు.

గెస్ట్‌హౌస్ ప్రారంభం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : సీఎస్‌పురం పట్టణానికి చెందిన ప్రముఖ రియల్టర్ టీడీపీ నాయకులు శ్రీరాం శ్రీనివాసులు హైదరాబాదులోని పటాన్ చెరువులో నిర్మించిన రాయల్‌స్టే నూతన గెస్ట్‌హౌస్‌ను కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు మాట్లాడుతూ పటాన్ చెరువులో నిర్మించిన రాయల్ స్టే గెస్ట్‌హౌస్ అన్ని హంగులతో నిర్మించడం శుభపరిణామం అన్నారు. కదిరి ప్రకాష్‌రావు, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు పొలుగుళ్ల మల్లికార్జునరెడ్డి, వైస్ ఎంపీపీ దుగ్గిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, బసిలి శేఖర్, తులాబంధుల శ్రీనివాసులు, సత్యం, గద్దం వెంకటేశ్వర్లు, సర్పంచి రాధాకృష్ణారెడ్డి, ఆనెకాలపల్లి సర్పంచి చెరుకుపల్లి రాధాకృష్ణారెడ్డి, ప్రెస్ మోహన్ పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో నిందితులు అరెస్టు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండలంలోని గవినివారిపాలెం గ్రామంలో స్థల వివాదం నేపథ్యంలో ఢిల్లీ ఆగ్రాలో పనిచేసే సిఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ చీదరబోయిన నాగేశ్వర రావుపై కత్తితో దాడి చేసి హత్యా యత్నంకు యత్నించిన ఘటనలో ఐదుగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు చీరాల డిఎస్పి మొహమ్మద్ మోయిన్ తెలిపారు. ఈపురుపాలెం పోలీస్ స్టేషన్లో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముద్దాయిలైన సిహెచ్ లక్ష్మీనారాయణ, సిహెచ్ వీరయ్య, సీహెచ్ భరత్ కుమార్, గొర్ల వేణు, వి.కుమార్ స్వామిలను కావూరి వారిపాలెం జంక్షన్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. దాడికి ఉపయో గించిన కత్తిని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఆరవ ముద్దాయి పి. లక్ష్మీనారాయణ పరారీలో ఉన్నాడని త్వరలోనే అరెస్టు చేస్తామన్నారు. తీవ్రగాయాలైన బాధితుడు కోలుకుంటున్నట్లు తెలిపారు. భౌతిక సాక్ష్యాలు, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి ముద్దాయిలు ఇతర ప్రాంతాలకు వెళ్ళినప్పటికీ తగిన ఆధారాలతో అరెస్టు చేశామన్నారు. సంబంధిత న్యాయ స్థానంలో ముద్దాయిలకు శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామన్నారు. కేసు చేదనలో కృషి చేసిన రూరల్ సిఐ వి.శేష గిరిరావు, ఎస్సై ఏ.చంద్రశేఖర్, సిబ్బందిని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అభినందించారు.

పోలీసులకు సమాచారం ఇవ్వాలి : వేసవి సెలవులకు ఇండ్లకు తాళాలు వేసి ఇతర ప్రాంతాలకు వెళ్ళేవారు పోలీసులకు సమాచారం ఇస్తే ప్రత్యేక నిఘా ఉంచుతామని డీఎస్పీ మొహ మ్మద్ మోయిన్ అన్నారు. చిన్న సంఘటనలకు వైషమ్యాలు పెంచు కుని దాడులు, తదితర చర్యలకు పాల్పడితే సహించేది లేదన్నారు. అటువంటి వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. పెద్దలు పిల్లల ప్రవర్తనను గమనిస్తూ ఏదైనా అసాధారణ అంశం గమనిస్తే తెలపాలని కౌన్సి లింగ్ ఇచ్చి ప్రవర్తనను సరిచేస్తా మన్నారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు లో భాగంగా పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వేసవికాలంలో దొంగతనాలు జారిన పడకుండా ప్రజలు అదనపు భద్రతా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐ శేషగిరిరావు, ఎస్సై చంద్రశేఖర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తలకు అండగా 'దద్దాల'

విశాలాంధ్ర - కనిగిరి: నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలు ఇబ్బందులలో ఉన్నారన్న విషయం తెలిసిన మరుక్షణమే స్పందిస్తున్న కనిగిరి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్. ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఒంగోలు ప్రకాశం హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కనిగిరి నియోజకవర్గం వైసీపీ సోషల్ మీడియా విభాగం అధ్యక్షులు మర్రి రాజు సతీమణి అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసిన వెంటనే ఆమె ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని విధాలుగా మీకు అండగా ఉంటానని మర్రి రాజుకు ఆర్థికంగా భరోసా కల్పించి ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా మర్రి రాజు మాట్లాడుతూ అన్ని వేళల అన్ని విధాలుగా నాకు అండగా నిలుస్తున్న మా నేత దద్దాల నారాయణ అన్నకు కృతజ్ఞతలు తెలుపుతూ, అన్నకు జీవితాంతం రుణపడి ఉంటానని, అన్న గెలుపు కోసం నా శక్తికి మించి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేస్తున్నానని అన్నారు.

రేణిమడుగు రోడ్డుకు మరమ్మతులు

ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

విశాలాంధ్ర-పామూరు : కంబాలదిన్నె వయా రేణుమడుగు రోడ్డు ను మరమ్మతులు చేయిస్తానని ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. గురువారం కంబాలదిన్నె పంచాయతీకి చెందిన తెలుగు యువత ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ని కనిగిరి అమరావతి గ్రౌండ్ లో కలిశారు. రేణుమడుగు, రజాసాహెబ్ పేట రోడ్డు గురించి ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి స్పందిస్తూ త్వరలో నూతన రోడ్డు వేయడం జరుగుతుందన్నారు. గత ప్రభుత్వ తప్పిదాల వల్ల ఆలస్యం అవుతున్నదని ఉగ్ర నరసింహారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల రైతు సంఘము నేను స్విచ్ అయిపోయింది అధ్యక్షులు మన్నం రమణయ్య, గోళ్ళ వీరబాబు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు గద్దె గంగయ్య చౌదరి, నీటి సంఘము అధ్యక్షులు గద్దెమోహన్, కమ్మ బాలకృష్ణ, గద్దె వెంకటేశ్వర్లు, కమ్మ మాల్యాద్రి, .కొండలరావు. మాధవ, నాని, మహేష్. హజరత్. తలపనేని మాలకొండయ్య. కొండలరావు, శివ, హరి, మణికంఠ సుబ్బరాయుడు, రమేష్, యాలయ్యలు పాల్గొన్నారు.

వక్ఫ్ సవరణ బిల్లు వ్యవహారంలో

రాష్ట్ర ప్రభుత్వ వైఖరి ఖండన

-ముస్లిం ప్రజాసంఘాలు

విశాలాంధ్ర-ఒంగోలు: వక్ఫ్ సవరణ బిల్లును వ్యతిరేకించి తమకు బాసటగా నిలబడాలని ముస్లిం సామాజిక వర్గం రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేసినప్పటికీ ముస్లింలపట్ల మరొకసారి వివక్ష పూరిత వైఖరిని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రదర్శించారని. ముస్లిం ప్రజాసంఘాల నాయకులు విచారాన్ని వ్యక్తం చేశారు. గతంలో ముస్లిం నవాబులు, ధనవంతులు ముస్లింల సంక్షేమం కోసం. ధార్మిక అవసరాలకోసం అల్లాహ్ పేరుతో దానం ఇచ్చిన భూములు అన్యాక్రాంతం అవుతున్నాయని. వాటిని కాపాడాలని దేశవ్యాప్తంగా ముస్లింలు ఉద్య మాలు చేస్తే దానికి భిన్నంగా కేంద్ర ప్రభుత్వం ఇందులో ఇరవై మందితో కమిటీ ఉంటే అందులో ముస్లింలు కేవలం ఎనిమిది మాత్రమే ముస్లింలు ఉండేలా మిగిలిన పందెండు మంది ఎవరైనా ఉండొచ్చు అనే విధంగా బిల్లు రూపకల్పన చేసింది ఇది ముమ్మాటికీ ముస్లిం సమాజం అంగీకరించని బిల్లు . గతంలో ఎన్నికలకు ముందు ముస్లింలకు ఏ సమస్య వచ్చినా అండగా ఉంటానని నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానం నమ్మి ఎన్డిఏలో భాగ స్వామ్యం ఉన్నా కూడా ముస్లింలు తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇచ్చి కూటమి గెలుపుకు కారణమైనప్పటికీ ఇప్పుడు ముస్లిం సమాజానికి తీవ్రమైన నష్టం చేయకూర్చే వక్ఫ్ సవరణ బిల్లు కు మద్దతు ఇచ్చి మోసం చేశారని ఒక్క ఆంధ్రప్రదేశ్ లోనే కాకుండా దేశ వ్యాప్తంగా ముస్లింలు చంద్రబాబునాయుడు మీద ఆశ లు పెట్టుకున్నారనిబహిరంగ సభల ద్వారా , నిరసన కార్యక్రమాల ద్వారా, పోస్ట్ కార్డు ఉద్యమాల ద్వారా అనేక రకాలుగా రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం లకు అండగా నిలబడాలనే ఆకాంక్షలు తెలియచేసినప్పటికీ ఏ మాత్రం పట్టించుకోకుండా పార్లమెంటు సభ్యులకు విప్ జారీ చేసి మరీ వక్ఫ్‌సవరణ బిల్లు ఆమోదం తెలపడం ముస్లిం ప్రజానీకానికి తీరని నష్టం చేకూర్చడంతో పాటు మతతత్వ రాజకీయాలకు వత్తాసు పలకడం బాధా కరమైన విషయమని రాష్ట్రంలో పదిశాతం ఉన్న ముస్లింల మనోభావాలను ముఖ్యమంత్రి పై ఉంచుకున్న నమ్మకాన్ని బేఖాతరు చేశారని చంద్రబా బునాయుడుని నమ్మే పరిస్థితి లేదని తెలియ చేసారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నామని ముస్లిం ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు సయ్యద్ సర్దార్, పఠాన్ కరిముల్లా ఖాన్, షేక్ మహ్మద్ రఫీ, షేక్ కరిముల్లా, సయ్యద్ ఇస్మాయిల్ ,షేక్ అబ్దుల్ రవూఫ్, షేక్ రహమాన్ తదితరులు తెలిపారు.

నామినేటెడ్ పదవుల్లో

ఖాజాకు సముచిత స్థానం దక్కేనా...!

విశాలాంధ్ర - కర్లపాలెం : పఠాన్ ఖాజా మొహిద్దీన్ (ఖాజా) వివాద రహితుడిగా కేటాయించిన కర్తవ్యాన్ని నెరవేర్చేందుకు అహర్నిశలు కష్టపడేతత్వం కల్గిన వ్యక్తి. 25 ఏళ్ల తన రాజకీయ అనుభవంలో ఎన్నో వడిదుడుకులు చవి చూశారు. ఖాజా కష్టాన్ని, సేవలను ఆర్థిక బలాన్ని రాజకీయ పార్టీలు, నాయకులు ప్రతిపక్షాల్లో ఉన్నప్పుడు వాడుకున్నారే కానీ అధికారంలో ఉన్న ప్రతీసారి మొండిచేయి చూపిస్తున్నారు. కులమతాలకు అతీతంగా కర్లపాలెం మండలంలో తనవంతుగా ముందుండే వ్యక్తికి రాజకీయ పార్టీలు సరైన గుర్తింపు ఇవ్వకపోవటం అత్యంత శోచనీయం. 20 ఏళ్ల క్రితమే యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా యువనేతగా కర్లపాలెం మండలంలో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. క్రీడా పోటీలు సాంస్కృతి కార్యక్రమాల్లో చేయూతనందించి యువతలో నైపుణ్యాలను వెలికితీసి అభి నందించి ప్రోత్సహించేవారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన సరేంద్రవర్మరాజు గెలుపు కోసం తనవంతుగా కృషి చేశారు. పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తూ రాజకీయ అనుభవాన్ని పరిచయాలతో వేగేశన విజయం కోసం శ్రమించారు. త్వరలో విడుదల కానున్న నామినేటెడ్ పదవుల్లో ఖాజాకు సముచిత స్థానం కల్పిస్తారని చర్చ జరుగుతుంది. ఎటువంటి లాబియింగ్‌లు లేకుండా కష్టపడిన వారికి గుర్తింపు ఇచ్చే ఎమ్మెల్యే వేగేశన సరేంద్ర వర్మ ఖాజా విషయంలో గౌరవప్రదమైన పదవి ఇస్తారని ఆశాభావం వ్యక్తమవుతుంది.

నూతన పెన్షన్ బిల్లును వెనక్కి తీసుకోవాలి

విశాలాంధ్ర -ఒంగోలు: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన పెన్షన్ బిల్లును వెంటనే వెనక్కి తీసుకోవాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. ఒంగోలులోని ఎర్రన దూర సంచార భవనం ఎదుట ఎన్‌సిసిపిఏ ఆధ్వ ర్యంలో ఫించనర్లు గురువారం నిరసన కార్యక్ర మం చేపట్టారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐబిఎస్ఎన్ఎల్ పిడబ్ల్యుఏ అసోసియేషన్ చీఫ్ అడ్వైజర్ కే అంజయ్య మాట్లాడుతూ ప్రస్తుతం పెన్షనర్లు, ఫ్యామిలీ పెన్షనర్లు ,వారి కుటుంబ సభ్యులు కేంద్ర ప్రభుత్వ పెన్షన్ పొందుతున్న నిబంధనలను సవరించేందుకు లోక్‌సభలో ప్రవేశపెట్టిన బిల్లుతో దేశ వ్యాప్తం గా పెన్షనర్లు తీవ్ర నిరాశకు గురయ్యారన్నారు. ఈ బిల్లులో సవరించిన ప్రయోజనాలు కేవలం కొత్త నిబంధనలు అమలులోకి వచ్చిన తర్వాత రిటైర్ అయ్యే వారికి మాత్రమే వర్తిస్తాయని, అంతేకాకుండా, కేంద్ర పే కమిషన్ సిఫారసుల ప్రకారం, ఆ సిఫారసుల అనంతరం రిటైర్ అయినవారికే ఈ ప్రయోజనాలు వర్తిస్తా యన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పెన్షన్ బిల్లు గత నెల 25వ తేదీన లోక్‌సభలో ఆమోదం పొందిందన్నారు. ప్రతిపక్షం దీనిని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సభ నుంచి వాకౌట్ చేసిందన్నారు. రాజ్యసభ కూడా దీనిని ఆమోదిస్తే, కొత్త పెన్షన్ నిబంధనలు అమలులోకి రానున్నాయన్నారు. ఈ నిర్ణయం పూర్తిగా అనుచితమైనది మరియు అంగీకా రయోగ్యం కాదన్నారు. ఎన్ వెంకటరావు, పి వెంకటయ్య, ఎన్ బాలసుబ్రహ్మణ్యం, ఆరోగ్యం కే వి రమణయ్య, జె సి హెచ్ ఎల్లమంద, ఎస్ ఎన్ ఈ పి డబ్ల్యు ఏ సెక్రెటరీ ఐ శ్రీనివాస రావు, ఓ వి సుబ్బారావు, ఎన్ ఎఫ్ టి ఈ జిల్లా కార్య దర్శి ఎస్ అబ్దుల్ రౌఫ్, ఉమా మహేశ్వర రావు పాటు పెద్ద సంఖ్యలో పెన్షనర్లు పాల్గొన్నారు.

సాహితీ కృషీ వలుడు మధుసూదన్

విశాలాంధ్ర-మార్కాపురం టౌన్ : శ్రీసాధన డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు సాహితీ కృషీ వలుడు డాక్టర్ కప్పగంతుల మధుసూదను శ్రీ విశ్వావసు ఉగాది పర్వదిన సందర్భంగా ప్రతిష్టాత్మక కోటి సూర్యమ్మ స్మారక సాహితీ జీవిత సాఫల్య పురస్కారంను శ్రీ కృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సంస్థ, ప్రదానం చేసిన సందర్భంగా గురువారం ఉదయం శ్రీసాధన డిగ్రీ కళాశాలలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు అభినందనసభ నిర్వహించి డాక్టర్ మధుసూదన న్ను ఘనంగా సత్కరించారు. కళాశాల ఉపప్రధానాచార్యులు పి. శ్రీధర్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విశ్రాంత వయోజన విద్య ఉపసంచాలకులు డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డి విచ్చేసి డాక్టర్ మధుసూదన్ తో వారికి ముడిపడిఉన్న సాహితీ సంబంధాన్ని అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులతో పంచుకున్నారు. డాక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ డాక్టర్ మధుసూదన్ సాహిత్యరంగానికి ఎనలేని కృషి సలిపారని శ్రీసాధన డిగ్రీ కళాశాల వేదికగా నెలనెలా వెన్నెల అనే పేరుతో గొప్ప సాహితీ యజ్ఞానికి శ్రీకారం చుట్టి ఎంతోమంది సాహిత్య కళాకారులను ఒక త్రాటిపై నడిపే ప్రయత్నం విశేషంగా చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పురస్కార గ్రహీత డాక్టర్ కప్పగంతుల మధుసూదన్ మాట్లాడుతూ తన చిన్న వయసు నుండి తండ్రి అడుగుజాడల్లో నడుస్తూ సాహిత్య రంగంపై మక్కువను పెంచుకోవడం జరిగిందని గుడ్లూరులో గ్రంథాలయ నిర్వహణాధికారిగా తన తండ్రి జీవితం కూడా సాహిత్య రంగ ప్రవేశానికి దిక్సూచి అయ్యిందని తెలిపారు. కళాశాల ఉపప్రధానాచార్యులు పి. శ్రీధర్ కుమార్ తోపాటు అధ్యాపక అధ్యాపకేతర బృందం మరియు విద్యార్థులు డాక్టర్ మధుసూదన్ తో వారికి ఉన్న సాహితీ అనుభవాలను పంచుకున్నారు.

తాగునీటికి ఇబ్బంది లేకుండా ముందస్తు చర్యలు

బాపట్ల జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి

విశాలాంధ్ర - బాపట్ల : వేసవి కాలంలో ప్రజలు వడగాల్పులకు, తాగునీటికి ఇబ్బంది పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక కలెక్టరేట్లో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు.ఏప్రిల్ మాసం నుండి జూన్ మాసం వరకు ఎండ తీవ్రత ఎక్కువగా ఉంటుందని, వడగాల్పులు ఎక్కువగా ఉంటాయని జిల్లా కలెక్టర్ తెలిపారు. చలి వేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లను అందుబాటులో ఉంచాలన్నారు. ఉపాధి హామీ పనులు జరిగే చోట పనులను ఎండ రాకముందు,ఎండ తీవ్ర తగ్గిన తర్వాత మొదలు పెట్టాలన్నారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు పనులకు విరామం ఇవ్వాలన్నారు.అత్యవసరమైన పరిస్థితిలో పనిచేయవలసి వస్తే అక్కడ వారిని మంచి నీళ్లు, ఎలక్ట్రో నీళ్లు,పండ్ల రసాలు తీసుకోవాలన్నారు. సచివాలయ పరిధిలో త్రాగునీటిని అన్ని రకాల పరీక్షలు చేయడానికి సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇవ్వడమైనదని తెలిపారు.దోమల ద్వారా మలేరియా వ్యాధి సోకకుండా నీళ్లు నిల్వ ఉన్న ప్రదేశాలను గమనించి నీళ్లు నిలువ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.గ్రామాలలో,పట్టణాలలో ప్రజలు ప్రతి గురువారం రాత్రికి డ్రమ్ములలోని నీటిని తీసివేయాలని,శుక్రవారం ఉదయం వాటిని ఎండబెట్టి సాయంత్రం నీళ్లు నింపుకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను ఆదేశించారు.ప్రజలకు కుక్కల బెడద లేకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.70 సంవత్సరాల పైబడిన వారికి ఆయుష్మాన్ భారత్ కింద కార్డు జారీ చేయుటకు చర్యలు తీసుకోవాలని,అందుకు ఈకేవైసీ చేయించాలని జిల్లా వైద్యాధికారులను ఆయన ఆదేశించారు.దీని ద్వారా వారికి ఐదు లక్షల వరకు వైద్య సేవలు వర్తిస్తాయని తెలిపారు శానిటేషన్‌పై ఐవిఆర్ఎస్ ద్వారా సర్వే చేస్తున్నట్లు ఆయన తెలిపారు.42 శాతం మంది అసంతృప్తి వ్యక్త పరిచినట్లు ఆయన తెలిపారు. ప్రతిరోజు సిబ్బంది ఇంటింటికి వెళ్లి తడి చెత్త, పొడి చెత్త, ప్రమాదకర వస్తువులను వేరువేరుగా సేకరించాలని,వాటిని ఎస్‌డబ్ల్యు పిసి ప్రదేశంలో పడవేయటకు చర్యలు తీసుకోవాలని ఆయన జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. ఎస్‌డబ్ల్యు పిసిలు లేని చోట్ల వాటికి కావాల్సిన మౌలిక సదుపాయాల కొరకు సంబంధిత అధికారులతో చర్చించి వాటిని ఏర్పాటు చేసుకోవాలని ఎంపీడీవోలను ఆయన ఆదేశించారు. గ్రామాలలో పశువుల కొరకు పచ్చి గడ్డి పెంచేందుకు ప్రభుత్వ భూములను, వాగులు, కాలువలు,కుంటల ప్రక్కన భూములను గుర్తించి నివేదిక తయారు చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా రెవెన్యూ అధికారి డి.గంగాధర్ గౌడ్,జిల్లా వైద్యాధికారి డాక్టర్ విజయమ్మ,జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ అనంతరాజు, బాపట్ల మున్సిపల్ కమీషనర్ రఘునాథ్ రెడ్డి,బాపట్ల డివిఎల్ డివో విజయలక్ష్మి, వీక్షణ సమావేశం ద్వారా మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల ఎంపీడీవోలు పాల్గొన్నారు.

సముద్రంలోకి తాబేళ్లు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నియోజకవర్గంలోని రామాపురం సముద్ర తీరంలో 300పైగా తాబేలు పిల్లలను ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సముద్రంలోకి విడిచిపెట్టారు.ఇసుక తెన్నెల్లో ఆలివ్ రిడ్లే తాబేళ్లు పెట్టిన గుడ్లను ప్రత్యేకంగా పొదిగించారు.అనంతరం తాబేలు పిల్లల్ని సీ టర్టల్స్ డిస్టిక్ కో ఆర్డినేటర్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య,సిబ్బంది గంపల్లో తీసుకువెళ్లి కూర్చోబెట్టారు.అనంతరం ఆ తాబేళ్లను నీటిలోకి వదిలారు.ఆలివ్ రిడ్లే జాతికి చెందిన తాబేళ్లు ఆహార అన్వేషణ చేస్తూ గుడ్లు పెట్టి సంతాన ఉత్పత్తి కోసం వేలాది కిలోమీటర్లు ప్రయాణించి ఇక్కడికి వస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా, భాజపా,జనసేన పార్టీల నాయకులు,తాబేళ్ల సంరక్షణ పునరుత్పత్తి కేంద్రంలో పనిచేసే సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగించుకోవాలి

జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య

విశాలాంధ్ర - నిజాంపట్నం : గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య సూచించారు.రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్,టీడీపీ నేత అనగాని శివప్రసాద్ స్ఫూర్తితో నిజాంపట్నం జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య ఆధ్వర్యంలో హెల్ప్ హాస్పిటల్ విజయవాడ వారి సహకారంతో మండలంలోని ఆముదాలపల్లిలో గురువారం ఉచిత గుండె వైద్య శిబిరం నిర్వహించారు.ఈ వైద్య శిబిరాన్ని జడ్పీటీసీ నర్రా సుబ్బయ్య ప్రారంభించి మాట్లాడారు.ప్రస్తుత జీవనశైలిలో చిన్న,పెద్ద అనే తేడా లేకుండా చాలామంది గుండె జబ్బుల బారిన పడుతున్నారన్నారు. అందువలన ప్రతి ఒక్కరు ముందుగానే జాగ్రత్త పడి గుండెకు సంబంధించిన పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.ఈ వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు వైద్య బృందం గుండెకు సంబంధించి ఈసీజీ, 2డీ ఈకో,యాంజియో గ్రామ్ స్కానింగ్ పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు.ఈ కార్యక్రమంలో ఆముదాలపల్లి టీడీపీ నాయకులు పందరబోయిన శ్రీనివాసరావు, సర్పంచ్ నర్రా కృష్ణ-వెంకమ్మ,బీసీ సంక్షేమ సంఘం యువజన బాపట్ల జిల్లా అధ్యక్షుడు పచ్చపట్ల గంగరాజు,బీసీ సంక్షేమ సంఘం యువజన రేపల్లె నియోజకవర్గం అధ్యక్షుడు కొనికి వెంకట్రావు,నర్రా సునీల్,కన్నేటి శ్రీనివాసరావు,టీడీపీ కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

రాములోరికి ఎమ్మెల్యే మాలకొండయ్య పూజలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : మండల పరిధిలోని వాకావారిపాలెం గ్రామంలో కొలువై ఉన్న రాముల వారి దేవాలయాన్ని ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు,ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘన స్వాగతం పలికారు.శ్రీరాముల వారికి కొండయ్య ప్రత్యేక పూజలను చేశారు.తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ దేవుణ్ణి ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెదేపా,భాజపా,జనసేన పార్టీల నాయకులు,కార్యకర్తలు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

స్మశానవాటికలో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర - బాపట్ల : పట్టణంలోని 33వ వార్డులో ఎమ్మెల్యే ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ ఆదేశాల మేరకు చంగళరాయుడు తోటలో స్మశాన వాటికను ఈస్టర్ పండగ సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులచే శుభ్రపరిచారు.ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ కరుణ,తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండపాటి ఆంధ్రేయ,బాపట్ల పార్లమెంట్ తెలుగు యువత కార్యదర్శి అదే వంశీ,కూచిపూడి ఝాన్సీరాణి,కూచిపూడి జాషువా పారిశుద్ధ కార్మికులు పాల్గొన్నారు.

మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర - చీరాల టౌన్ : వేసవి తాపాన్ని తట్టుకోవడంలో ప్రజలకు తాగునీరు,మజ్జిగ వంటి శీతల పానీయాలు ఎంతో ఉపయుక్తంగా ఉంటాయని ఏఐటీయూసీ బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల శామ్యూల్ అన్నారు.గురువారం స్థానిక ఆటో డ్రైవర్స్,వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ట్రాఫిక్ ఎస్సై పవన్ కుమార్ చేతుల మీదుగా ఉచిత మజ్జిగ చలివేంద్రం ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్న సమయంలో ప్రజలకు చల్లని మజ్జిగ అందించడంతో పాటు,దాహార్తిని తీర్చడమే తమ లక్ష్యమని తెలిపారు.ఉచితంగా మజ్జిగ పంపిణీతో కూలీలకు,వాహనదారులకు ఎండ తీవ్రత నుంచి బయట పడేందుకు దోహదం చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ చీరాల నియోజకవర్గ అధ్యక్షుడు డి.నాగేశ్వరరావు నియోజవర్గ కార్యదర్శి బాసి పైడయ్య,సిపిఐ చీరాల పట్టణ కార్యదర్శి సైకం రాజశేఖర్,అమ్మతుని బాబురావు,బీసీ ఫెడరేషన్ నాయకులు ఉటుకూరి వెంకటేశ్వర్లు,సీనియర్ సిటిజన్స్ నాయకులు గాదె హరిహరరావు,ఆటో డ్రైవర్స్ వర్కర్స్ ఫెడరేషన్ అధ్యక్షులు నాగరాజు,కార్యదర్శి భాను ప్రకాష్,కరిముళ్ల,నాగేశ్వర రావు, రవికిరణ్,సుబ్బారావు,నరేంద్ర,కొండబాబు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లో విద్యార్థులను చేర్పించాలి

విశాలాంధ్ర - అద్దంకి : ప్రభుత్వ పాఠశాలల్లో ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థులను చేర్పించాలని తిమ్మాయపాలెం ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణారెడ్డి అన్నారు. గురువారం పాఠశాల హ్యాబిటేషన్ పరిధిలోని గృహాలను ఉపాధ్యాయులు సందర్శించి ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న బోధన గురించి విద్యార్థుల తల్లిదండ్రులకు వివరించారు.ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు,యూనిఫాం,తల్లికి వందనం వంటివి ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా హ్యాబిటేషన్ పరిధిలో నలుగురు విద్యార్థుల తల్లిదండ్రుల చేత అడ్మిషన్ ఫారాలను పూర్తి చేయించారు. పాఠశాల హెచ్ఎం ఎంవి రమణారెడ్డి,సిఆర్పి రమేష్,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రీ-సర్వేతో భూ సమస్యలు పరిష్కారం

విశాలాంధ్ర - నిజాంపట్నం : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రీ-సర్వేతో గ్రామాలలో ఎంతో కాలం నుంచి నెలకొని ఉన్న భూ సమస్యలు పరిష్కారం అవుతాయని,రైతులు తమ భూములను సర్వే చేయించుకోవాలని నిజాంపట్నం తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు కోరారు.మండలంలోని కూచినపూడి గ్రామంలో చేపట్టనున్న రీ-సర్వే ప్రారంభోత్సవంపై గురువారం అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో భూ సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం రీ-సర్వే కార్యక్రమం చేపట్టిందన్నారు.దీనిలో భాగంగా రైతుల్లో రీ-సర్వేపై ఉన్న అపోహలను తొలగించడానికి ఈ అవగాహన ర్యాలీని నిర్వహించడం జరిగిందన్నారు.రీ-సర్వే కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకుని సర్వే సమయంలో రెవెన్యూ, సర్వే సిబ్బందికి సహకరించాలని అయన కోరారు.ఈ కార్యక్రమంలో వీఆర్వోలు వేణు,సుభాని,పవన్, సర్వే సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.